కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 23, సెప్టెంబర్ 2026 16 పేజీలు





## టీబీ నిర్మూలనకు సమన్వయంతో కృషి...!

### కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లాను క్షయ వ్యాధి (టీబీ) రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం లక్ష్యసాధనలో భాగంగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. అనుమానితులను గుర్తించడం నుంచి వ్యాధి నిర్ధారణ, చికిత్స, పోషకాహార సహాయం వరకు ప్రతి దశలోనూ పటిష్ఠ పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో టీబీ నియంత్రణకు చేపడుతున్న చర్యలు, వ్యాధి బాధితుల గుర్తింపు, పరీక్షలు, చికిత్స, పోషకాహార సహాయం, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న తీరుపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

లక్షణాలున్న వారిని ముందుగానే గుర్తించి పరీక్షలు చేయాలి

చికిత్స మధ్యలో నిలిపివేయకుండా పర్యవేక్షించాలి

శాఖల సమన్వయంతో టీబీ ముక్త్ భారత్ లక్ష్య సాధన

2లో



## పకడ్బందీగా గణేశుడి నిమజ్జనం..!

భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రణాళిక

నిమజ్జన ప్రాంతాల్లో సౌకర్యాలు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, ప్రభాతవార్త: గణేశుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, గణేశ్ ఉత్సవ కమిటీలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ కొత్తపల్లి చెరువు, చింతకుంట కాల్వ వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.



## లాభాల సింగరేణికి అప్పుల సెగ!

2లో

గోదావరిఖని, ప్రభాతవార్త: బొగ్గు ఉత్పత్తిలో దేశంలోనే కీలక సంస్థగా ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పై ఆర్థిక బాధ్యతలు పెరుగుతున్నాయి. సంస్థకు లాభాలు వస్తున్నప్పటికీ.. విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, డిస్కంల నుంచి రావాల్సిన బకాయిలు భారీగా పేరుకుపో వడంతో నగదు లభ్యతపై ఒత్తిడి పెరుగుతోంది. ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ నివేదికలోని వివరాల ప్రకారం.. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగం నాటికి సింగరేణి మొత్తం ఆర్థిక బాధ్యతలు సుమారు రూ.40,860 కోట్లకు చేరాయి. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఇవి సుమారు రూ.39,300 కోట్లుగా ఉండగా.. కొంతకాలంలోనే మరో రూ.1,500 కోట్లకుపైగా పెరగడం గమనార్హం.

*రూ.40,860 కోట్ల ఆర్థిక బాధ్యతలు..*

*రూ.54 వేల కోట్ల బకాయిలు*

*రావాల్సింది రూ.47 వేల కోట్లపైనే*

*జెన్‌కో బకాయిలే రూ.29,009 కోట్లు*

*రూ.6,394 కోట్ల నికర లాభం..*

*అయినా రుణాల అవసరం*

## రైతుల అభ్యంతరాల తర్వాతే భూసేకరణపై నిర్ణయం



16లో

# టీబీ నిర్మూలనకు సమన్వయంతో కృషి

### లక్షణాలున్న వారిని ముందుగానే గుర్తించి పరీక్షలు చేయాలి

### చికిత్స మధ్యలో నిలిపివేయకుండా పర్యవేక్షించాలి

### శాఖల సమన్వయంతో టీబీ ముక్త్ భారత్ లక్ష్య సాధన

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లాను క్షయ వ్యాధి (టీబీ) రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం లక్ష్య సాధనలో భాగంగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. అనుమానితులను గుర్తించడం నుంచి వ్యాధి నిర్ధారణ, చికిత్స, పోషకాహార సహాయం వరకు ప్రతి దశలోనూ పటిష్ఠ పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో టీబీ నియంత్రణకు చేపడుతున్న చర్యలు, వ్యాధి బాధితుల గుర్తింపు, పరీక్షలు, చికిత్స, పోషకాహార సహాయం, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న తీరుపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

#### అనుమానితులపై ప్రత్యేక దృష్టి

టీబీ లక్షణాలు ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పరీక్షల్లో వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం అందిస్తున్న చికిత్సను ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని ఆదేశించారు. వ్యాధి నిర్ధారణ అనంతరం చికిత్స ప్రారంభించిన వారు మధ్యలో మందులు నిలిపివేయకుండా వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో టీబీ లక్షణాలు, వ్యాధి వ్యాప్తి నివారణ, ఉచిత పరీక్షలు, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేసి అనుమానిత కేసులను గుర్తించాలని సూచించారు.

#### అన్ని శాఖల భాగస్వామ్యంతో..

టీబీ నిర్మూలన ఒక్క వైద్య, ఆరోగ్య శాఖకే పరిమితం కాకుండా అన్ని శాఖల భాగస్వామ్యంతో సాగాలని కలెక్టర్ పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం, విద్య, మున్సిపల్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అనుమానిత కేసులను గుర్తించడం, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించడం, చికిత్సపై పర్యవేక్షణ చేపట్టడంలో శాఖలు కీలకంగా వ్యవహరించాలని తెలిపారు.



#### పోషకాహారంపై అవగాహన

టీబీ బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బాధితులకు, వారి కుటుంబాలకు అవసరమైన సహకారం అందిస్తూ చికిత్సను విజయవంతంగా పూర్తిచేసేలా ప్రోత్సహించాలన్నారు. టీబీపై ప్రజల్లో ఉన్న అపోహలు, భయాలను తొలగించి వ్యాధి నివారణ, చికిత్సపై శాస్త్రీయ అవగాహన కల్పించాలని తెలిపారు.టీబీ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించేలా ప్రజలను చైతన్యపరచాలని, ప్రతి అనుమానిత కేసును పరిశీలించి అవసరమైన పరీక్షలు నిర్వహించేలా క్షేత్రస్థాయి యంత్రాంగం పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమష్టి కృషితో జిల్లాలో ‘టీబీ ముక్త్ భారత్’ లక్ష్యాన్ని సాధించేందుకు కట్టుదిట్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. సుజాత, జిల్లా టీబీ అధికారి డా. శ్రీనివాస్, డీఆర్డీవో రఘువరన్, డీఈవో రాము, లేబర్ ఆఫీసర్ సురేందర్, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా గణేశుడి నిమజ్జనం

### భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

### ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రణాళిక

### నిమజ్జన ప్రాంతాల్లో సౌకర్యాలు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

### అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, ప్రభాతవార్త:** గణేశుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, గణేశ్ ఉత్సవ కమిటీలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ పోలీసు, మున్సిపల్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.మంగళవారం కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ కొత్తపల్లి చెరువు, చింతకుంట కాల్వ వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన పాయింట్ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

#### రెండు పాయింట్లలో నిమజ్జనం

కొత్తపల్లి చెరువు వద్ద నిమజ్జనానికి రెండు పాయింట్లను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్ద విగ్రహాలు, చిన్న విగ్రహాలను ఒకే ప్రాంతంలో నిమజ్జనం చేయడం వల్ల రద్దీ, గందరగోళం తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. చిన్న విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు రెండో పాయింట్‌ను వినియోగించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మొలిక వసతులు, లైటింగ్ తదితర సౌకర్యాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాత్రివేళల్లోనూ నిమజ్జన కార్యక్రమాలు కొనసాగే అవకాశం ఉన్నందున విద్యుత్ దీపాలు, వెలుతురు ఏర్పాట్ల విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు.

#### ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి

నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు, వాహనాలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. భారీ విగ్రహాలను తరలించే సమయంలో గందరగోళం తలెత్తకుండా మార్గాలను ముందుగానే పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.నిమజ్జన వాహనాల రాకపోకలు, భక్తుల రద్దీ, అత్యవసర వాహనాల రాకపోకలకు సంబంధించిన అంశాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు.

#### భద్రతే ప్రథమం

నిమజ్జన ప్రాంతాల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. చెరువులు, కాల్వల వద్ద ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని ఆదేశించారు. నిమజ్జన సమయంలో చిన్నపాటి పొరపాట్లు కూడా చోటు చేసుకోకుండా అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలీసు, మున్సిపల్, రెవెన్యూ తదితర శాఖల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించేలా యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని సూచించారు.

#### పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

నిమజ్జన పాయింట్ల వద్ద పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే నేపథ్యంలో చెత్త పేరుకుపోకుండా పారిశుద్ధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. నిమజ్జనం పూర్తయిన వెంటనే వ్యర్థాలను తొలగించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్, లైటింగ్, ట్రాఫిక్, భద్రత వంటి అన్ని అంశాలపై అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ తెలిపారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అన్ని శాఖలు సమష్టిగా పనిచేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# లాభాల సింగరేణికి అప్పుల సెగ!

### రూ.40,860 కోట్ల ఆర్థిక బాధ్యతలు..

### రూ.54 వేల కోట్ల బకాయిలురావాల్సింది రూ.47 వేల కోట్లపైనే

### జెన్‌కో బకాయిలే రూ.29,009 కోట్లు

### రూ.6,394 కోట్ల నికర లాభం.. అయినా రుణాల అవసరం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** బొగ్గు ఉత్పత్తిలో దేశంలోనే కీలక సంస్థగా ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పై ఆర్థిక బాధ్యతలు పెరుగుతున్నాయి. సంస్థకు లాభాలు వస్తున్నప్పటికీ.. విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, డిస్కంల నుంచి రావాల్సిన బకాయిలు భారీగా పేరుకుపోవడంతో నగదు లభ్యతపై ఒత్తిడి పెరుగుతోంది. ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ నివేదికలోని వివరాల ప్రకారం.. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగం నాటికి సింగరేణి మొత్తం ఆర్థిక బాధ్యతలు సుమారు రూ.40,860 కోట్లకు చేరాయి. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఇవి సుమారు రూ.39,300 కోట్లుగా ఉండగా.. కొంతకాలంలోనే మరో రూ.1,500 కోట్లకుపైగా పెరగడం గమనార్హం.

#### రుణాలపై ఆధారపడాల్సిన పరిస్థితి..

సింగరేణి ఆర్థిక బాధ్యతల్లో బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలకు ప్రధాన వాటా ఉంది. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం.. సంస్థ రుణాలు రూ.28,600 కోట్లకుపైగా ఉన్నాయి. బొగ్గు ఉత్పత్తి, రవాణా, కార్మికుల వేతనాలు, విద్యుత్ బిల్లులు, ఇతర నిర్వహణ వ్యయాలతో పాటు కొత్త గనులు, విద్యుత్ ప్రాజెక్టుల వంటి విస్తరణ కార్యక్రమాలకు భారీగా నిధులు అవసరమవుతున్నాయి. మరోవైపు అమ్మకాల ద్వారా రావాల్సిన నగదు సకాలంలో అందకపోవడం రుణ అవసరాన్ని పెంచుతున్నట్లు తెలుస్తోంది

#### బకాయిలే అసలు చిక్కు..

సింగరేణి ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలంటే సంస్థకు రావాల్సిన బకాయిలను పరిశీలించాల్సి ఉంటుంది. తెలంగాణ జెన్‌కో, డిస్కంలతో పాటు ఇతర రాష్ట్రాల విద్యుత్ సంస్థల నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలు రూ.47 వేల కోట్ల నుంచి రూ.54 వేల కోట్ల వరకు ఉన్నట్లు పేర్కొంటున్నారు. వీటిలో తెలంగాణ జెన్‌కో నుంచి రావాల్సిన మొత్తం సుమారు రూ.29,009 కోట్లు ఉన్నట్లు సమాచారం. సింగరేణి బొగ్గును విద్యుత్ ఉత్పత్తికి సరఫరా చేస్తున్నా.. ఆ సరఫరాకు సంబంధించిన చెల్లింపులు ఆలస్యం కావడం వల్ల సంస్థకు నగదు ప్రవాహ సమస్య ఏర్పడుతోంది.

#### లాభాలున్నా.. నగదు కొరత ఎందుకు?...

సింగరేణి నష్టాల్లో ఉన్న సంస్థ కాదు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సంస్థ రూ.6,394 కోట్ల నికర లాభం నమోదు చేసింది. అయినప్పటికీ భారీగా బకాయిలు రావాల్సి ఉండటంతో లాభం మొత్తం తక్షణ వినియోగానికి అందుబాటులో ఉండటం లేదు. లాభం, చేతిలో అందుబాటులో ఉండే నగదు రెండూ ఒకటే కాదన్నది ఇక్కడ కీలక అంశం. విద్యుత్ సంస్థలకు బొగ్గు సరఫరా చేసిన తర్వాత దానికి సంబంధించిన మొత్తం వెంటనే వసూలు కాకపోతే.. సంస్థ తన రోజువారీ అవసరాలకు, వేతనాలు, నిర్వహణ ఖర్చులకు, పెట్టుబడి కార్యక్రమాలకు ఇతర మార్గాల్లో నిధులు సమీకరించాల్సి వస్తుంది.విస్తరణకు నిధుల అవసరం.. సింగరేణి భవిష్యత్ అవసరాల దృష్ట్యా కొత్త గనులు, యంత్రాల ఆధునికీకరణ, మౌలిక వసతులు, విద్యుత్ ఉత్పత్తి తదితర రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది. ఈ పెట్టుబడులకు భారీగా మూల ధనం అవసరం. అందువల్ల ప్రస్తుత రుణాలను కేవలం ఆర్థిక ఇబ్బందులకు సంకేతంగా చూడలేమని ఆర్థిక విశ్లేషణలో పేర్కొంటున్నారు. అయితే సంస్థకు రావాల్సిన వేల కోట్ల బకాయిలు సకాలంలో వసూలు కాకపోతే.. అప్పులపై ఆధారపడే అవసరం మరింత పెరిగే అవకాశం ఉంటుంది.

#### వసూళ్లపైనే దృష్టి.....

ఒకవైపు రూ.6 వేల కోట్లకు పైగా వార్షిక లాభం ఆర్జించే స్థాయిలో సంస్థ కొనసాగుతుండగా.. మరోవైపు రూ.40 వేల కోట్లకు పైగా మొత్తం బాధ్యతలు ఉండటం సింగరేణి ఆర్థిక నిర్వహణలోని భిన్నమైన పరిస్థితిని చూపుతోంది. ముఖ్యంగా విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన భారీ బకాయిల వసూళ్లు వేగవంతమైతే సంస్థ నగదు ప్రవాహం మెరుగుపడే అవకాశం ఉంది. లేదంటే బొగ్గు ఉత్పత్తి, విస్తరణ ప్రాజెక్టులు, రోజువారీ నిర్వహణ అవసరాల కోసం రుణాలపై ఆధారపడే పరిస్థితి కొనసాగుతుంది. దీంతో లాభాల సంస్థగా ఉన్న సింగరేణికి బకాయిల వసూళ్లు, రుణభారం నియంత్రణ రెండూ కీలక ఆర్థిక సవాళ్లుగా మారుతున్నాయి.



## పెద్దపల్లిలో తీవ్ర విషాదం..

# పిడుగుపాటుకు 25 గొర్రెలు మృతి !

### జీవనోపాధి కోల్పోయి కన్నీరుమున్నీరువుతున్న కాపరులు

### ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుల వేడుకోలు

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం మూలసాల గ్రామంలో మంగళవారం ప్రకృతి ప్రకోపంతో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అన్నయ్య కుంట చెరువు సమీపంలో పిడుగుపాటుతో 25 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన బోయిని సదయ్య, కాసు నరేష్ తమ జీవాలను మేత కోసం చెరువు సమీపానికి తీసుకెళ్లారు. ఆ సమయంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో పిడుగు పడటంతో, అక్కడే ఉన్న 25 గొర్రెలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాయి. కళ్ల ముందే మూగజీవాలు బలవడంతో రోదనలు...తమ కళ్లెదుటే మూగజీవాలు బలవడంతో వారు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. గొర్రెల



పెంపకంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు ఈ ఘటనతో కోలుకోలేని దెబ్బ తగిలిందని వారు వాపోయారు. పెట్టుబడి పోయి, బతుకు దెరువు ప్రశ్నార్థకం కావడంతో బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని విజ్ఞప్తి...ఈ ఘటనపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, సంఘటనా స్థలాన్ని పరిశీలించాలని బాధితులు కోరారు. పిడుగుపాటుకు మృతి చెందిన గొర్రెలను లెక్కించి, ప్రభుత్వ పరంగా తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గోదావరిలో మునిగి వ్యక్తి మృతి



**ధర్మపురి, ప్రభాతవార్త:** గోదావరి నదిలో ప్రమాదవశాత్తు మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం ధర్మపురిలో చోటు చేసుకుంది. ఎస్సై సధాకర్ తెలిపిన ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి. ధర్మపురి మండలం తిమ్మాపూర్‌కు చెందిన బీసగొని లచ్చయ్య (51) కొంతకాలం నుండి స్థానిక సంతోషిమాత ఆలయం సమీపంలో కొబ్బరికాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం గోదావరిలోకి దిగిన ఆయన ప్రమాదవశాత్తు నీటిలో మునిగి పోయాడు. కొంతసేపటి తర్వాత స్థానికుడు గజ్జి మల్లేష్ గాలించి లచ్చయ్యను బయటకు తీసుకురాగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు యేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పిడుగుపాటుతో ఎద్దు మృతి



**వెల్గటూర్,ప్రభాత వార్త :** మండలంలోని కిషన్ రావు పేట గ్రామంలో మంగళవారం ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి ఎద్దు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. కిషన్రావుపేట గ్రామానికి చెందిన బండారి రాయమల్లు అనే రైతుకి చెందిన ఎద్దు పొలం వద్ద మేత మేస్తూ ఉండగా మధ్యాహ్నం ఉరుములతో కూడిన భారీ వర్షానికి పిడుగు పడడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు సుమారు 70 వేల రూపాయల విలువ చేస్తుందని, ఎద్దు మృతి చెందడంతో రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని వేసుకుంటున్నాడు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు రాగి జావ పంపిణీ

**ధర్మపురి,ప్రభాతవార్త.** సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్, కెనరెక్స్ మైక్రో సిస్టం లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం రాగి జావా పంపిణీ చేశారు. ఆయా సంస్థల బాధ్యులు ఊటూరి శ్రీకాంత్, మంతెన సీతారామరాజు లు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు రేపటి నుండి వారానికి మూడు రోజులు రాగి జావా, మిగతా మూడు రోజులు అల్పాహారాన్ని పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకునే విద్యార్థులు చాలామంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంటారని, ఇలాంటి విద్యార్థులకు రాగి జావా, అల్పాహారాన్ని పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శైలజ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు సహకారం అందిస్తున్న సదరు సేవా సంస్థల నిర్వాహకులకు విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయా సేవా సంస్థల నిర్వాహకులు ధర్మపురి పట్టణంలోని ఎస్సీ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ఆటో బోల్తా.. ఐదుగురికి తీవ్ర గాయాలు..

**మానకొండూర్, ప్రభాతవార్త:** మానకొండూరు మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారి అయిన చెరువు కట్ట సమీపంలో ఆటో బోల్తా పడి ఐదుగురికి వ్యక్తి తీవ్ర గాయాలైనట్లు మంగళవారం తెలిపారు. ఆటో డ్రైవర్ చంద్రశేఖర్ కరీంనగర్ నుండి మండలంలోని వెల్ది గ్రామ ప్రభుత్వ హైస్కూల్ లో పనిచేసే ఉపాధ్యాయులను గ్రామంలో దింపేసి, కరీంనగర్ వెళ్తుండగా మానకొండూరు చెరువు కట్ట సమీపంలోనే ప్రధాన రహదారిపై ఆటో ఒక్కసారిగా బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న కొత్త విజయ, అగ్గి లక్ష్మి ( రంగపేట ), కల్వల రేణుక (వెల్ది), సురేష్(మానకొండూర్) తో పాటు డ్రైవర్ చంద్రశేఖర్ కు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

## అధికారుల వేధింపులతో

## ప్రధానోపాధ్యాయుడి ఆత్మహత్యాయత్నం

**గొల్లపల్లి, ప్రభాతవార్త:** అధికారుల వేధింపులు తాళలేక మానసిక వేదనకు గురైన మండల లోని ఓ ప్రధానోపాధ్యాయుడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం గొల్లపల్లి మండలంలో కలకలం రేపింది.మండలంలోని చిలువకోడూరు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న బి. ప్రశాంత్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరయ్యారు. సమావేశం సందర్భంగా పాఠశాల రికార్డుల విషయమై అధికారులు నిలదీయటంతో తోటి ఉపాధ్యాయుల సమక్షంలో తనను అవమానకరంగా మాట్లాడడంతో మానసిక వేదనను గురైన ఆయన నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు యత్నించాడు. జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించడంతో ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం.కాగా, పాఠశాల తనిఖీల పేరుతో అధికారులు తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రశాంత్ గతంలో తోటి ఉపాధ్యాయుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. అంతేకాకుండా, తన ఆత్మహత్యాయత్నానికి ఉన్నతాధికారులే కారణమంటూ సూసైడ్ నోట్ రాసినట్లు సమాచారం. ఆరోగ్యం నిలకడగా ఉండటంతో బాధితుని కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడి మృతి

### గ్రామంలో విషాదం



**పెగడపల్లి, ప్రభాతవార్త:** గణేష్ మండపం వద్ద విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని బతికేపల్లి గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసు కుంది. ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరా ల ప్రకారం.. బతికేపల్లికి చెందిన గడ్డం మధు (20) గణేష్ మండపం వద్ద సౌండ్ బాక్స్‌పై డిస్కో లైట్‌ను ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కిందపడిపోయాడు. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.ఈ ఘటనపై మృతుడి అన్న గడ్డం మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేరాలు-ఘోరాలు

## కొలనూరులో పిడుగుపాటుకు రైతు మృతి



**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలం కొలనూరు గ్రామంలో మంగళవారం పిడుగుపాటుకు రైతు జంగ సుధాకర్‌రెడ్డి (65) మృతి చెందాడు. మంగళ వారం మధ్యాహ్నం భారీ వర్షం కురుస్తుండటంతో పొలంలో ఉన్న సుధాక ర్‌రెడ్డి సమీపంలో చెట్టు కిందకు వెళ్లాడు. అదే సమయంలో ఉరుములు మెరుపులతో పిడుగు పడటంతో సుధాకర్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెంది నట్లు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుడికి భార్య, కుమా రుడు, కుమార్తె ఉన్నారు. సుధాకర్‌రెడ్డి మృతి విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రమాదవశాత్తు వృద్ధురాలు మృతి



**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు వృద్ధురాలు మృతి చెందింది వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన ఎంబడి రాజమ్మ ఇంటి వద్ద ఉన్న చేతబావిలో నీరు తోడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందింది మృతురాలి కుమారులు చంద్రయ్య శ్రీనివాసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు
కొడిమ్యాలలో మహిళ అదృశ్యం..

## ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసుల విజ్ఞప్తి



**కొడిమ్యాల, ప్రభాతవార్త:** కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైన ఘటనపై కొడిమ్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొడిమ్యాలకు చెందిన గుమ్మడిదారి శ్రీనివాస్ (48) తన భార్య గుమ్మడిదారి స్వప్న (37) మంగళవారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు బంధువుల ఇళ్లలో వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన స్వప్న ఎత్తు సుమారు 5.4 అడుగులు, ఛామనఛాయ రంగులో ఉంటుందని, ఇంటి నుంచి వెళ్లేటప్పుడు గోధుమ రంగు చీర, జాకెట్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు 8712656831 నంబర్‌కు సమాచారం అందించాలని కొడిమ్యాల ఎస్ఐ ఏ. నరేష్ కుమార్ కోరారు.

## ఆడుకుంటూ వెళ్లి.. సంపులో పడి!..

### 15 నెలల చిన్నారి మృతి.. నల్లగొండలో విషాదం



**కొడిమ్యాల, ప్రభాతవార్త :** ఇంటి ముందు ఆడుకుంటున్న 15 నెలల చిన్నారి ప్రమాదవశాత్తు సంపులో పడి మృతి చెందిన విషాద ఘటన కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ గ్రామానికి చెందిన శ్రీరామోజు హారిక, గంగాచారి దంపతుల కుమారుడు శ్రీరామోజు శివన్ష (15 నెలలు) మంగళవారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో ఇంటి ముందు ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు సమీపంలోని సంపులో పడిపోయాడు. కుటుంబ సభ్యులు గుర్తించి బయటకు తీసేలోపే చిన్నారి మృతిచెందినట్లు తెలిపారు. ఘటనపై చిన్నారి తల్లి హారిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు కొడిమ్యాల ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు. చిన్నారి మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కోరుట్ల వార్త

## నూతన గోదావరి పుష్కర ఘాట్ల ఏర్పాటుకు నిధుల మంజూరు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గంలోని పలు పుష్కర ఘాట్ల అభివృద్ధి మరమ్మత్తు మోలిక వసతుల కల్పన కోసం 9 కోట్ల 21 లక్ష 70 వేల రూపాయల నిధులు మంజూరయ్యాయన్నారు. తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ప్రతిపాదన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిల ద్వారా నిధులు మంజూరు చేయించారని నిధుల మంజూరుకు సహకరించిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్



రెడ్డి లకు జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పనులను నిర్ణీత కాల పరిమితిలోపు పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, సరికెళ్ళ నరేష్, పత్తిపాక రాజు, శనిగరపు రాజయ్య, మల్లపు రాజేష్,మల్లపు ప్రవీణ్, చిట్యాల వినోద్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కొనసాగుతున్న వినాయక నవరత్రోత్సవాలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**




పట్టణంలో నెలకొల్పిన వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. కోరుట్ల పట్టణంలోని మార్కెట్ యార్డులో ప్రెస్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి 108 ప్రసాదాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అలాగే మంగళవారం 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు మత్తు పదార్థాలు వాటి వాళ్ళ కలిగే అనర్థాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని వ్యాసరచన మత్తు పదార్థాలపై వ్యాసం రాశారు. కోరుట్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ మాతాకు పసుపు, కుంకుమ, ఫల, పంచామృతాభిషేకాలతో అభిషేకాలు ఆలయంలో నెలకొల్పిన వినాయకుని వద్ద కుంకుమ పూజలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అలాగే పలు వినాయక మండపాల వద్ద కుంకుమ పూజలు అన్నప్రసాద్ అన్న కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల నిర్వాహకులు ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పోషక ఆహారంతోనే చిన్నారుల వికాసం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని 23వ వార్డు ఎస్కొని గుట్ట నాకాసివాడ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత, వార్డు కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ ఆధ్వర్యంలో పోషక మాసం సంబరాలు నిర్వహించారు. వార్డు కౌన్సిలర్, అంగన్వాడి టీచర్ తల్లులకు పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబంలోని తల్లులు తప్పనిసరిగా పరిశుభ్రతతో కూడిన పోషకాలు ఉన్న వంటలతో తమ కుటుంబ సభ్యులను ఆరోగ్య వంతులుగా ఉంచవచ్చన్నారు. కాలానుగుణంగా మనకు అందు బాటులో లభించే పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, పెరుగు, మిల్లెట్స్, వంటి పోషకాలు ఉన్న ఆహారాన్ని ఉపయోగించాలన్నారు. గర్భిణీలు బాలింతలు పిల్లలు రక్తహీనత బారిన పడకుండా ఉండేందుకు క్యాల్షియం అలాగే ఐరన్ ఎక్కువగా అవసరం కావున పల్లీలు, నువ్వులు, బెల్లం, పప్పు వంటి వాటిని నిత్య ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బి.రజిత, ఆయా పర్వీన్ బేగం,గర్భిణీలు, బాలింతలు, తల్లులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో 7 గొర్రెల మృతి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



మండలంలోని సర్పంచ్ పూర్ గ్రామంలో అనుమానాస్పస్థితిలో 7 గొర్రెలు మృతి చెందినట్లు సర్పంచ్ నత్తి రాజ్ కుమార్ తెలిపారు. సర్ప రాజ్ పూర్ గ్రామానికి చెందిన పుల్ల మల్లయ్యకు చెందిన గొర్రెలు మృత్యువాత పడి ఉన్నాయి. గమనించిన మల్లయ్య గొర్రెల మృతితో తీవ్ర ఆందోళనకు గురై తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## మన్నెగూడెం క్లస్టర్ రైతులకు సమాచారం

**భీమారం, ప్రభాతవార్త:**



భీమారం మండలంలోని మన్నెగూడెం క్లస్టర్ పరిధిలోని మన్నెగూడెం, లింగంపేట గ్రామాలకు చెందిన రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించినట్లు ఏఈఓ బి. సురేందర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 జనవరి 1 నుంచి ఆగస్టు 13 వరకు కొత్త పాసుపుస్తకాలు పొందిన రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్ పూర్తయిన అనంతరం మాత్రమే యూరియా బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. మన్నెగూడెం రైతువేదిక లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రారంభించామని, రైతులు రేపు ఉదయం 9:30 గంటల నుంచి లింగంపేట గ్రామపంచాయతీ లో 12 గంటల వరకు 12.30 నుండి మన్నెగూడెం రైతు వేదికలో అందుబాటులో ఉండి ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**భీమారం, ప్రభాతవార్త:**



భీమారం మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో బుధవారం ఉదయం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు మండల వ్యవసాయ అధికారి కీర్తికుమారి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు సర్టిఫికేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న వరి, మునగ, పల్లి, కొత్తిమీర తదితర పంటలను పరిశీలించి, రైతులకు పంటల సాగు, యాజమాన్య పద్ధతులపై అధికారులు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, ఏఈఓ నరేందర్, ప్రకృతి వ్యవసాయ సర్టిఫికేషన్ అధికారి శ్రీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహిళలతో ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మహిళలు భాగస్వామ్యం కావడం ద్వారా కుటుంబాల్లో సుఖశాంతులు, ఐక్యత నెలకొంటాయని పద్మశాలి సంఘం ప్రతినిధులు తెలిపారు. కుంకుమ పూజ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సంఘం కృషి చేస్తుం దన్నారు. అనంతరం మహిళలకు కుంకుమ, పూజా సామగ్రిని మాజీ ఉపసర్పంచ్ గోస్కి మధు భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన ఆదర్శ పాఠశాల రహదారి

### గుంతలతో విద్యార్థుల తిప్పలు..

### మరమ్మతులు చేపట్టాలని డిమాండ్



**మేడిపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని ఆదర్శ పాఠశాలకు వెళ్లే రహదారి గుంతలతో అధ్వానంగా మారిందని, రహదారిని ప్రయా ణానికి అనుకూలంగా మార్చాలని ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమోళి, మండల అభివృద్ధి అధికారి అంజుమకు వినతిపత్రం అంద జేశారు. వర్షాకాలం కావడంతో పాఠశాలకు నిత్యం వచ్చే ఆటోలు, టాటా ఏసీ వాహనాలు ప్రయాణం కష్టంగా మారిందని తెలిపారు. దీంతో ఊరికి ఉత్తరాన ఉన్న పాఠశాల ప్రాంగణం నుంచి విద్యార్థులు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు.

## అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు

### పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు



**మేడిపల్లి, ప్రభాతవార్త :** మండలం లోని కట్లకుంట గ్రామంలోని ఎస్సీ మాల సంఘ భవనంలో పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం. శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో పేకాట ఆడుతున్న వారిని పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.8,740 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. సంఘ భవనాలు, గణేశ్ విగ్రహాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# విద్యకు పెద్దపీట.. బడులకు కొత్త కళ!

### విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా..
### అల్పాహారంతో ఆరోగ్యానికి చేయూత
### పెద్దపల్లి నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి రూ.70 కోట్లు
### గర్రెపల్లి పాఠశాలలో ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌కు ఎమ్మెల్యే హామీ

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** విద్యారంగాన్ని బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణ అల్పాహార కార్యక్రమంను అమలు చేస్తోందని తెలిపారు.సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో హరే రామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వారానికి ఆరు రోజులపాటు ఇడ్లీ-సాంబార్, పూరీ-ఆలూ కుర్మా, దోస, ఉప్మా, మిల్లెట్ ఇడ్లీ-సాంబార్, బోండా తదితర అల్పాహారంతోపాటు పాలు అందిస్తున్నట్లు వివరించారు.

#### రూ.70 కోట్లతో అభివృద్ధి పనులు

పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇప్పటివరకు రూ.70 కోట్లు ఖర్చు చేసినట్లు విజయరమణారావు తెలిపారు. కాంపౌండ్ వాల్స్, నూతన పాఠశాల భవనాలు, మరుగుదొడ్లు, భవనాల ఆధునీకరణతో పాటు పలు మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో ప్రైవేటు పాఠశాలల నుంచి కూడా విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరుతున్నారని పేర్కొన్నారు.

#### రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్

పెద్దపల్లి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే పిల్లర్ల నిర్మాణం



పూర్తయిందని, ఏడాది కాలంలో పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల హాస్టళ్లను ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేసి అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

#### ఓదెలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్

విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థులకు అన్ని విధాలా అండగా ఉంటుందని విజయరమణారావు అన్నారు. రానున్న రోజుల్లో ఓదెలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమం కోసం తెలంగాణ అల్పాహార కార్యక్రమంను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

#### ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్

గర్రెపల్లి పాఠశాలలో విద్యార్థులు, గ్రామస్తుల కోరిక మేరకు ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీడీవో దివ్యదర్శనరావు,మండల ఎంఈఓ రాజయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలి

### వినాయక మండపాలను సందర్శించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణా రావు

**జూలపల్లి,ప్రభాతవార్త:** జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు స్థానిక నాయకులతో కలిసి మండల కేంద్రంలోని పలు వినాయక మండపాలను సందర్శించారు. ఆయా మండపాల్లో గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూలపల్లి మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని ఆకాంక్షించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు,పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ఉత్సవ నిర్వాహకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## వేములవాడలో నిమజ్జనానికి పటిష్ట భద్రత

**వేములవాడ ప్రభాతవార్త:** వేములవాడ పట్టణంలో బుధవారం నిర్వహించనున్న గణేష్ నిమజ్జనోత్సవం, శోభాయాత్రకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. మంగళవారం గుడి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని సుమారు 320 గణేష్ మండపాల నిమజ్జనం కోసం 200 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లం ఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి పాల్గొనడం, ఇతరులకు ఇబ్బంది కలిగించడం, అవాంఛనీయ ఘటనలకు పాల్పడడం చేయరాదన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

## స్కానింగ్ కేంద్రాల పనితీరుపై పర్యవేక్షించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :** జిల్లా పరిధిలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు పై పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశం చారు. లింగ నిర్ధారణ పరీక్షల కేంద్రాలు, ఆడ, మగ జనాభా నిష్పత్తిపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పోలీస్ శాఖ తదితరులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరుపై నిరంతరం పర్యవేక్షించాలని, పీసీ పీ ఎన్ డీ టీ యాక్ట్ సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. బ్రూణ హత్యలతో మగ, ఆడ పిల్లల లింగ నిష్పత్తిపై ప్రభావం చూపుతుందని తెలిపారు. స్కానింగ్ కేంద్రాల పనితీరుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్, డిప్యూటీ డీ ఎం హెచ్ ఓ నాగేంద్రబాబు, ఎన్జీఓ బాధ్యుడు భాస్కర్ తదితరులు ఉన్నారు



## గణపతిని దర్శించుకున్న మాజీ జెడ్పీటిసి

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండల కేంద్రంలోని ఆర్టిజన్ కాలనీలో నిర్మాణంలో ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మాజీ జెడ్పీటీసీ గంట రాములు యాదవ్ పాల్గొని గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామి దేవాలయానికి రూ.35 వేల విలువైన గ్రిల్స్‌ను గంట రాములు యాదవ్ వితరణగా అందజేశారు. ఆలయానికి విచ్చేసిన గంట రాములు యాదవ్‌కు కాలనీవాసులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గోపరపల్లి సర్పంచ్ మద్దెన వేణి రవి యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షుడు వేల్పుల ఐలయ్య యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బాపూర్‌లో ఘనంగా కుంకుమ పూజ

### ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



**జూలపల్లి,ప్రభాతవార్త:** జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో మంగళవారం ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమ పూజతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండి పోయింది. భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి బొజ్జగణపయ్య ను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి,కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.ముదిరాజ్ యూత్ సభ్యులు ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.గ్రామస్తుల సహకారంతో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

### పెండింగ్ బిల్లులు చెల్లించాలి.. గౌరవ వేతనం రూ.10 వేలకు పెంచాలి.

**ప్రభాత వార్త కోనరావుపేట** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. తమ వేతనాలు, వంట సామగ్రికి సంబంధించిన బిల్లులు సుమారు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్ లో వున్న బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం చెల్లిస్తున్న రూ.8 సరిపోవడం లేదని, పెద్ద తరగతుల విద్యార్థులకు రూ.25, చిన్న పిల్లలకు రూ.15 చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనాన్ని రూ.10 వేలకు పెంచాలని కోరారు.ప్రస్తుతం మార్కెట్‌లో కోడిగుడ్డు ధర రూ.8 ఉండగా, ప్రభుత్వం కేవలం రూ.5 మాత్రమే చెల్లిస్తోందని తెలిపారు.వంటకు అవసరమైన గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను వెంటనే పరిష్కరించి, పెండింగ్ బిల్లులను చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులు కోరారు. ఈ సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



# వై ఎస్ ఏ ఆధ్వర్యం లో గణనాథునికి ఘనంగా అబిషేకం

.మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త:

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వై స్ ఎ సభ్యులు ఏర్పాటు చేసిన మంటపం లో అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్ ఆధ్వర్యం లో తొమ్మిదవ రోజు మంగళవారం వినాయకునికి ఘనంగా అభిషేకాలు నిర్వహించారు.పురోహితులు విదుమోళి శర్మ ఆధ్వర్యంలో పంచలోహ వినాయకునికి క్షీ రాభిషేకం మరియు పుష్పార్చన,పత్రీ మరియు గరక తో, అష్టోత్తర శతనామావళి,పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పళ్ళ తో అభిషేకం నిర్వహించారు.మరియు అజ్యబిషేకం నిర్వహించారు.పురోహితులు విదుమోళి శర్మ మాట్లాడుతూ ఈ అభిషేకం చేయడం వల్ల సకల పాపాలు హరించుకపోతాయి,మరియు సుఖశాంతోషాలతో ఉంటారని,ఆయురారోగ్యాలతో ఉంటారని అన్నారు.ఇట్టి పూజలకు ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వరప్రసాద్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ లు పాల్గొని పూజలు నిర్వహించారు . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహాజన్



లవకుమార్ దంపతులు, పుధారి సుధాకర్ గౌడ్ దంపతులు, చెట్లపెల్లి చక్రధర్ గౌడ్ ,గుంటక రవి చెట్లపెల్లి దేవేందర్ గౌడ్,విజయ్ కుమార్ ,కోట జీవన్,మంచాల శ్రీమాన్, జక్కని చిన్నయ్య, గుంటక అరవింద్ , పుధరి నర్సగౌడ్ , జోగా నరేష్,సురుకుట్ల శ్రీనివాస్,మ్యకల శ్రీధర్, చంద్ర ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ మాసం వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త

మల్లాపూర్ మండలం పాతదామ్రాష్ పల్లి లో గ్రామంలో సర్పంచ్ రోడ్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం రోజున పోషణ మాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాగర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శోభారాణి అన్నారు. జాతీయ పోషణ మాసం ఉత్సవాల్లో భాగంగా మల్లాపూర్ మండలం పాతదామ్ రాజ్ పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు (మిల్లెట్స్), మొలకెత్తిన గింజలు, గుడ్లతో ప్రత్యేక ఆహార



ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఏయే ఆహార పదార్థాల్లో ఎలాంటి విటమిన్లు, పోషకాలు ఉంటాయో తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెండ్ల రాజేశ్వరి, సూపర్ వైజర్ శోభ రాణి అంగనవాడీ టీచర్లు, తిరుమల, శారద, శోభరాణి, కార్యదర్శి మాదం సౌజన్య, సునంద పద్మ, ప్రధానోపాధ్యాయులు వేణు,గర్భిణి స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు

## గణేశుని ఆశీస్సులు కోరుట్ల నియోజకవర్గ ప్రజలపై ఉండాలి

**టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

గణేశుని ఆశీస్సులు కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆకాంక్షి ంచారు.వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మెట్‌పల్లి పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు



తెలిపారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు కృష్ణారావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు,

# వినాయక నిమజ్జన వేడుకల్లో ఆరోగ్యమే మహాభాగ్యం

**ప్రత్యేక ఆరోగ్య-భద్రతా జాగ్రత్తలు పాటించాలి.**

**మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి.**

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

వినాయక నిమజ్జనం సందర్భంగా మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో పాటు ఆరోగ్య,భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి పేర్కొన్నారు.ఈసందర్భంగా మండలంలోని జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ..వినాయక నిమజ్జనం కార్యక్రమాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున,ప్రజారోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కలుషిత నీరు, ఆహారం,దోమల వ్యాప్తి, అంటువ్యాధులు,నీటిలో ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.నిమజ్జనం ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడుతూ,అధికారులు సూచించిన భద్రతా మార్గదర్శకాలను పాటించాలని సూచించారు.అధిక శబ్దం గల డిజే లు వినియోగించ వద్దు..వినాయక నిమజ్జనం సందర్భంగా అధిక శబ్దంతో కూడిన డిజే లు,సౌండ్ సిస్టమ్స్ వినియోగించకూడదని, అధిక శబ్దం వల్ల ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు,గర్భిణీలు, అనారోగ్యంతో ఉన్నవారికి అసౌకర్యం కలగడంతో పాటు శబ్ద కాలుష్యం పెరిగే అవకాశం ఉందని అంజిత్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు..శుభ్రమైన తాగునీటిని మాత్రమే వినియోగించాలి. ..అపరిశుభ్రమైన ఆహారం, కలుషిత నీటిని తీసుకోకూడదు...పిల్లలు,వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి...చెరువులు,కుంటలు ఇతర నీటి వనరుల్లోకి ప్రమాదకరంగా దిగకూడదు. ..అధికారులు ఏర్పాటు చేసిన సురక్షి త నిమజ్జన ప్రాంతాల్లోనే కార్యక్రమాన్ని నిర్వహించాలి...నీటి లోతు తెలియని ప్రాంతాల్లోకి వెళ్లడం,ఈత కొట్టడం పూర్తిగా నివారించాలి...వర్షాకాలం నేపథ్యంలో పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసి దోమల వ్యాప్తిని




అరికట్టాలి...చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిమజ్జన ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడాలి...ఎండలో ఎక్కువసేపు ఉండకుండా తగినంత నీరు తాగుతూ అవసరమైనప్పుడు విశ్రాంతి తీసుకోవాలి...జ్వరం,వాంతులు, విరేచనాలు,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తల తిరగడం వంటి ఆరోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి.ఆరోగ్య శాఖ అప్రమత్తం..వినాయక నిమజ్జనం సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలకు అవసరమైన ఆరోగ్య అవగాహన కల్పించడంతో పాటు,అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు మండల వైద్యాధికారి తెలిపారు.వినాయక నిమజ్జనం ప్రతి ఒక్కరికీ ఆనందకరమైన వేడుకగా ఉండాలని,భక్తితో పాటు ఆరోగ్యం,పరిశుభ్రత,భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ,ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని,అందరం కలిసి ప్రశాంతమైన, సురక్షి తమైన ఆరోగ్యకరమైన వినాయక నిమజ్జనాన్ని నిర్వహించుకుందాం అని డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి మండల ప్రజలకు పిలుపునిచ్చారు.

మెట్‌పల్లి వార్త

## సహకార సంఘాల బలోపేతంపై అవగాహన

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఓబులాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సంఘ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు డాక్టర్ ఎస్ కవి రాజు, ఎస్.కె మునీర్ హాజరై రైతులకు అవగాహన కల్పించారు. డాక్టర్ ఎస్ కవి రాజు, మునీర్ మాట్లాడుతూ కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ పిఎసిఎస్ సంఘాల బలోపేతానికి చేపడుతున్న వ్యాపార వైవిధ్యాలను సభ్యులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పాదం భూమేష్, గ్రామ సర్పంచి తోట మాధురి రాజారెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలు పరిష్కరించండి

## మండల సమావేశంలో సర్పంచ్ ల ఆవేదన.

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:




గ్రామాల్లో నెలకొన్న సమస్యలు మొదట పరిష్కరించాలని తదనంతరం సమీక్షా సమావేశాలు నిర్వహించాలని మండల సర్పంచ్ లు ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహేందర్ రెడ్డి అధ్యక్షతన గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించగా..ఇట్టి సమావేశానికి మండల ప్రత్యేకాధికారి,ఆర్డీవో నరసింహారావు హాజరయ్యారు.ఈసందర్భంగా వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గూర్చి వివరించారు.సమావేశంలో భాగంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ..గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకవచ్చినా పరిష్కారం కావడం లేదని ఆగ్రహం వక్తం చేశారు.అధికారులు నిరక్ష య ధోరణిని వీడి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని, గ్రామాల్లో కుక్క లు కోతు ల బెడద నివారించాలని కోరారు.వెల్లుల్ల లో ప్రధాన రహదారి పై వీధి దీపాల ఏర్పాటు,అదనపు రేషన్ షాపు ఏర్పాటు చేయాలని సర్పంచ్ గూడూరు తిరుపతి కోరగా..రామ లచ్చక్కపేట వరద కాలువకు గండి పడడంతో..జగ్గాసాగర్ చెరువులోకి నీరు రావడం లేదని,దీంతో గ్రామంలో నీటి సమస్య ఏర్పడుతుందని జగ్గసాగర్ సర్పంచ్ పుల్ల సాయగౌడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.మెట్లచిట్టాపూర్ వరద కాలువ నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని సర్పంచ్ సుకేంట అరుణగంగాధర్ పేర్కొన్నారు.అనంతరం ఆర్డీవో నరసింహారావు మాట్లాడుతూ..సర్పంచ్ లు తెలిపిన సమస్యల పట్ల అధికారుల నిరక్ష య ధోరణి సరికాదని,వారు సమావేశాల్లో ప్రస్తావిస్తున్న సమస్యలకు అదికారులు పాధాన్యం ఇచ్చి వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ ముష్తార్‌ఆలీ,ఎంపీవో ప్రదీప్,మండల వైద్యాధికారి ఎల్లాల అంజిత్ రెడ్డి,విద్యుత్ శాఖ రూరల్ ఏ.ఈ బండారి రమేష్,వివిధ శాఖల అదికారులు,ఆయా గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

# 8000 ఎకరాల కబ్జాపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఫైర్



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార

సిరిసిల్లలో 8000 ఎకరాలు కబ్జా చేశారని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మండిపడ్డారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్ లో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్, పార్టీ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన రాక్షస పాలనగా సాగుతోందని ఆగయ్య విమర్శించారు. మొన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లలో 8000 ఎకరాలు కబ్జా చేశారని, అందులో 2400 ఎకరాలు రికవరీ చేశామని చెప్పడం పూర్తిగా అవాస్తవమన్నారు. 8000 ఎకరాల కబ్జాతో పాటు రికవరీ చేశామన్న 2400 ఎకరాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆ భూములు ఏ గ్రామంలో ఉన్నాయి? ఎవరి పేరు మీద ఉన్నాయి? గ్రామాల వారీగా, పేర్లతో సహా వివరాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని, ఆర్టీఐ ద్వారా సమాచారం తీసుకుంటున్నామని తెలిపారు. లేనియెడల సిరిసిల్ల ప్రజలకు సీఎం క్షమాపణ చెప్పాలని, అంబేద్కర్ చౌరస్తాలో ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లకు వచ్చి 8000 ఎకరాల వివరాలు చెప్పాలని అన్నారు. విప్ ఆది శ్రీనివాస్ పగటి కలలు కంటున్నారని, కేసీఆర్, కేటీఆర్ పై ఆరోపణలు చేయడంపై తోట ఆగయ్య మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ పై ఆరోపణలు చేస్తే సహించబోమని అయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు బొల్లి రామ్మోహన్, నాల కొండ రాఘవ రెడ్డి, కుంబాల మల్లారెడ్డి, గుండ్లపల్లి పూర్ణచందర్, చంద్రయ్య, రాజు, స్వాతి, కౌన్సిలర్లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



## అమరణ నిరాహార దీక్షకు నాయకుల మద్దతుగా

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

అసంపూర్తిగా ఉన్న అనంతారం బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలనీ ఏబీవిపి నాయకుడు నాగరాజు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష మంగళవారంతో రెండవ రోజుకు చేరుకుంది. ఆయనకు మద్దతుగా పలు పార్టీల నాయకులు నిలిచారు. ఏండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలనీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చొప్పరి, కముటం రాములు, రామచంద్రం, రవీందర్, శ్రీనివాస్, భాస్కర్, నరేందర్ రెడ్డి, ఎల్లోజీ, మళ్ళారెడ్డి, దివ్య, ముత్తక్క, హస్మిత, నవీన్, మల్లేశం ఉన్నారు. కాగా అధికారులు, కాంట్రాక్టర్ ఇచ్చిన హామీ మేరకు నాగరాజు దీక్షను విరమించారు.

## 30న సిరిసిల్లకు సీఎం రేవంత్‌రెడ్డి

### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధులు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త



ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఈ నెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభ కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు ముమ్మర కసరత్తు ప్రారంభించారు. మంగళవారం సభా ప్రాంగణంతో పాటు వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్ స్థలాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగర్వాల్, ఎస్పీ మహేష్ బీ గీతే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భారీ ఎత్తున జనం తరలివచ్చే అవకాశం ఉండటంతో భద్రతా పరమైన చర్యలు, ట్రాఫిక్ మళ్లింపు, వేదిక నిర్మాణం, బారికేడ్ల ఏర్పాటుపై ఎస్పీతో కలెక్టర్ చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతమయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు. ఈ పరిశీలనలో డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్వేష పోస్టులు పెడితే క్రిమినల్ కేసులు :సిరిసిల్ల డీఎస్పీ

సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త

సామాజిక మాధ్యమాల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా, ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి హెచ్చరించారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌లలో అసత్య ప్రచారాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను పోస్ట్ చేసినా, ఫార్వర్డ్ చేసినా బాధ్యులతో పాటు గ్రూప్ అడ్మిన్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అవసరమైతే హిస్టరీ షీట్లు కూడా తెరుస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా విద్వేషాలు వ్యాప్తి చేయకుండా, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని జిల్లా ప్రజలను కోరారు.

## అంకుసాపూర్ లో వికసిత్ భారత్ గ్రామీణ ఉపాధి ప్లానింగ్ గ్రామసభ..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో వికసిత్ భారత్ గ్రామీణ ఉపాధి హామీ ప్లానింగ్ గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్ హాజరై ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టబోయే అభివృద్ధి పనులను మ్యాప్ ద్వారా గ్రామస్తులకు వివరించారు. ఉపాధి హామీ ద్వారా నిరుపేద కుటుంబానికి 100 రోజుల పని దినాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, డి ఆర్ డి ఓ ఏపీ డి నర్సింలు, ఏపీవో శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ అంచ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, ఉపాధి కూలీలు, గ్రామస్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి పోషకాహారమే పునాది

### ప్రత్యేక అధికారి రామకృష్ణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషక ఆహారం తప్పనిసరి అని మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ పేర్కొన్నారు. మండలములోని వల్లంపట్ల గ్రామ అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ నేరెళ్ల విజయ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో వేయి రోజుల ప్రాముఖ్యతను వివరించారు. పోషకాహార ప్రాముఖ్యతను వివరిస్తూ, పిల్లలు గర్భస్థ దశ నుంచి రెండు సంవత్సరాల వరకు మానసికంగా, శారీరక ఎదుగుదలకు పోషకాహారం అవసరం అన్నారు. పిల్లల మెదడు ఎదుగుదల 90 శాతం రెండు సంవత్సరాల లోపు ఎదుగుతుందని వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో లభించే పౌష్టిక ఆహారాన్ని బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు తప్పక అందించాలని సూచించారు. అధిక పోషకాలు ఉండే ఆకు కూరలను నిత్యం వాడుకోవాలని తెలిపారు. అంతేకాకుండా రెండున్నర నుంచి ఆరు సంవత్సరాల వరకు పిల్లలని అంగన్వాడికి పంపించవలసిందిగా కోరారు. అనంతరం పోషణ మాసం సందర్భంగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శశికళ, సూపర్ వైజర్ చంద్రకళ, జిల్లా సమాఖ్య అధ్యక్షులు కట్ట సౌమ్య, ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు చిత్ర రేఖ, దొడ్ల రేఖ, వార్డు సభ్యులు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదం, యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

### సిరిసిల్లలో ఘనంగా అవగాహన నడ రేపు జిల్లా ఆస్పత్రిలో ఉచిత మెగా క్యాంప్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

భారతీయ సాంప్రదాయ వైద్య విధానాలైన ఆయుర్వేదం, నిత్య యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఆయుష్ జిల్లా నోడల్ అధికారిణి డాక్టర్ శశిప్రభ అన్నారు. 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఈ నెల 23న రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించనున్న ఉచిత ఆయుర్వేద మెగా క్యాంప్‌ను పురస్కరించుకుని మంగళవారం పట్టణంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పురవీధుల్లో ప్రజలకు ఆయుర్వేదం, యోగా ప్రాధాన్యాన్ని వివరిస్తూ చైతన్య నడక నిర్వహించారు. అనంతరం స్థానిక ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా వెల్‌నెస్ సెంటర్‌లో శిక్షకులు శ్రీనివాస్, స్వప్నలు ప్రజలకు ఆసనాలు వేయిస్తూ వాటి ఉపయోగాలు వివరించారు. అలాగే మండపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా ఆయుర్వేద మందులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు నస్రిన్, డీపీఎం తిరుపతి, ఆశా కార్యకర్తలు సుజాత, లక్షి ్మ, వర్ష, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.20 లక్షలతో సీసీ లింక్ రోడ్డు పనులు ప్రారంభం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

సిరిసిల్ల పట్టణంలోని 9వ వార్డులో మంగళవారం సీసీ లింక్ రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానిక 2వ బైపాస్ రోడ్డు నుండి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పక్కన గల ఇందిరా మహిళా శక్తి భవనం వరకు ప్రజల రాకపోకల సౌకర్యార్థం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 20 లక్షలతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు లింగంపల్లి భాగ్యలక్షి ్మ సత్యనారాయణ, దొంతినేని కళ్యాణి అశోక్ రావు, నెల్లుట్ల నరేష్, అడిచర్ల సాయికృష్ణ, డీఈఈ వాణి, ఏఈ నరసింహస్వామి పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికై ఎమ్మెల్యేను కలిసిన పాలకవర్గం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల గ్రామ అభివృద్ధికై పాలక వర్గం సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కరీంనగర్ క్యాంపు కార్యాలయములో మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యంగా వల్లంపట్లలోనూతన గ్రామ పంచాయతీ నిర్మాణం, గ్రామ శివారులో శిథిలావస్థలో ఉన్న కల్వర్టు నిర్మాణం, రోడ్ల గూర్చి పాలకవర్గం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అంతే కాకుండా సంధివారిపల్లెలో హైమాస్ దీపాల బిగింపు, హరిజన కాలనీలోఉన్న అంగన్వాడీ కేంద్రానికి ప్రహారి నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల గురుంచి ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. పలు సమస్యలపై ఎమ్మెల్యే స్పందించినట్లు పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ల విజయ్, ఉప సర్పంచ్ వంశీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డి సి సి బి చైర్మన్ కొండూరి కి శుభాకాంక్షలు తెలిపిన ఫాక్స్ వైస్ చైర్మన్ రమణారెడ్డి..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గా తిరిగి పదవి బాధ్యతలు స్వీకరించిన కొండూరి రవీందర్ రావు ను సిరిసిల్ల ఫాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రమణారెడ్డి వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి రామగౌడ్ తదితరులు ఉన్నారు..

# పోషకాహారంతో బంగారు భవితకు బాటలు

**అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి..**

**తల్లులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్..**

**తంగళ్లపల్లి,ప్రభాతవార్త..**



పిల్లలకు సరైన పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వడంతో వారి బంగారు భవితకు బాటలు వేయవచ్చని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.9వ పోషణ మాసం సందర్భంగా జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా మన అంగన్వాడీ మన బాధ్యత కింద ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతను గర్భిణులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పోషణ మాసం సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు, బెల్లం, నువ్వులు, బాలామృతంతో సిద్ధం చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం 10 నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించాలని,కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ తదితర అంశాలపై స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు.జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి నెలా తల్లిదండ్రులు బాధ్యతగా ఆరేళ్లలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు, బరువు నమోదు చేయించాలని దానికి అనుగుణంగా పోషకాహారం అందించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరించారు. తీవ్రమైన పోషకాహార లోపం, మధ్యస్థ తీవ్ర పోషకాహార లోపం, తీవ్రమైన తక్కువ బరువు, మధ్యస్థ తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందిస్తారని వివరించారు.సూపర్ వైజర్లు, సీడీపీఓలు తమ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీ చేయాలని సూచించారు.పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు తల్లితండ్రుల ఇద్దరి బాధ్యతని పేర్కొన్నారు. బాలల మొదటి వెయ్యి రోజుల దశ కీలకమని, వారికి సరైన పోషకాహారం ఇంట్లో సైతం ఇవ్వాలని సూచించారు. చక్కర పదార్థాలు ఇవ్వకూడదని తెలిపారు. తల్లులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలిగర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేకత పెట్టారని తెలిపారు.ఎదుగుదల లోపించిన పిల్లలకు వైద్యం అందించాలి5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు సమస్య, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. సేవలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ శ్యామరాజు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, సర్పంచ్ మోర లక్ష్మీ శ్యామరాజు, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్, వైద్య, ఐసీడీఎస్ సిబ్బంది

# సిరిసిల్లలో ఈ నెల 30న సీఎం రేవంత్‌రెడ్డి భారీ సభ

**లక్ష మందితో సక్సెస్ చేస్తాం**

**కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలి**

**300 కోట్ల నేతన్న బకాయిలు తీర్చింది రేవంత్ రెడ్డే**

**సీఎం సభతో కేటీఆర్ కు వణుకు**

**జిల్లా కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ, ప్యాక్స్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.లక్ష మందితో సభ ఈ నెల 30న సిరిసిల్లలో లక్ష మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో మరో పది వేల రోజులు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందన్నారు. రేవంత్ రెడ్డి సభ సిరిసిల్లలో ఉందంటే కేటీఆర్ వెన్నులో వణుకు పుడుతుందని, కేటీఆర్ పతనం ఈ నెల 30 నుంచే మొదలు కాబోతుందని అన్నారు.ఫామ్ హౌజ్ కల్చర్ తెచ్చింది బీఆర్ఎస్ రాష్ట్రంలో ఫామ్ హౌజ్ కల్చర్ తెచ్చింది బీఆర్ఎస్ పార్టీనేనని ఆది శ్రీనివాస్ విమర్శించారు. రాష్ట్రంలో ఫామ్ హౌజ్ ఫైల్స్ పై సినిమానే తీయొచ్చన్నారు. ఎర్రవెల్లి, రంగనాయక సాగర్, జన్వాడలో ఫామ్ హౌజ్ లు కట్టుకున్నారని ఆరోపించారు. రంగనాయక సాగర్ లో పేద రైతుల భూములు పోతాయి కానీ హరీష్ రావు భూములు పోలేదన్నారు. జన్వాడలో నాలాపై కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టారని, రాష్ట్రంలో 22ఏ ను అడ్డుపెట్టుకుని బడా బాబులు భూములు దోచుకున్నారని అన్నారు. 22ఏ లో ఇల్లు నిర్మించుకున్న పేదల ఇళ్లకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. సిరిసిల్లలో కల్వకుంట్ల కుటుంబం భూములు దోచుకుందని, కవిత, రమ్య రావు లాంటి కుటుంబ సభ్యులే మీపై ఆరోపణలు చేస్తున్నారని, వాటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి సభ ద్వారా ఎవరు మంచోళ్లో, ఎవరు వెధవల్లో తెలుస్తుందన్నారు.300 కోట్ల నేతన్న బకాయిలు తీర్చింది రేవంత్ రెడ్డేనేతన్నలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన 300 కోట్లకు పైగా బకాయిలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చారని, నేతన్నలకు అండగా రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో వేములవాడలో 50 కోట్లతో యార్న్ డిపో తెచ్చామన్నారు.కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలికేసీఆర్ రాజన్న ఆలయానికి ఏటా 100 కోట్లు ఇస్తానని మోసం చేశారని, పది సంవత్సరాల్లో నయా పైసా ఇవ్వలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి రాజన్న ఆలయానికి రెండుసార్లు వచ్చి 250 కోట్లు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కేసీఆర్ రాజన్న సన్నిధికి వచ్చి క్షమాపణ కోరాలని, ముక్కు భూమికి రాసి రాజన్నను క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు.సిరిసిల్ల జిల్లా ఇవ్వొద్దని కేటీఆర్ లేఖ రాశారుకేటీఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇవ్వొద్దని లేఖ రాయలేదా అని ప్రశ్నించారు. ప్రజలు పోరాటం చేస్తేనే జిల్లా వచ్చిందని, కేటీఆర్ వల్ల కాదని అన్నారు. మంత్రిగా కేటీఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లాను గాలికి వదిలేశారని, 2018లో హరీష్ రావు తనను ఓడగొట్టడానికి సూరమ్మ చెరువు ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టి చుక్క నీరు కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రతి మండలంలో సమావేశాలు ఏర్పాటు చేసుకుని ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఉమ్మడి జిల్లా మంత్రులు, పీసీసీ అధ్యక్షులతో ఒక కమిటీ వేస్తామని తెలిపారు.

# అంగన్‌వాడీల బలోపేతానికి ప్రజాభాగస్వామ్యం కీలకం

**మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా**

**సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త**

చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు పట్టుగొమ్మలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి పేర్కొన్నారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా స్థానిక 3వ వార్డులో నిర్వహించిన 'మన అంగన్‌వాడీ – మన బాధ్యత' కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'అంగన్‌వాడీ నిర్వహణ కమిటీ' (ఏఎంసీ)ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. కేంద్రాల్లో మౌలిక వసతులు, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్ సౌకర్యాల పర్యవేక్షణపై కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వ పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు సక్రమంగా అందేలా చూడటంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ ప్రశాంత్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆర్పీలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గొర్రెలను అపహరించిన నిందితులు రిమాండ్

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

గొర్రెలను,పొట్టేళ్లను అపహరించిన కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన ముస్తా బాద్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బండారి లింగయ్య యెక్క మూడు గొర్రెలు రెండు పొట్టేళ్లను అపహరించినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి అనుమానితులను విచారించగా దుబ్బాక మండలానికి చెందిన శ్రీనివాస్,నూనె ప్రభాకర్ లు గొర్రెలను,పొట్టేళ్లను అపహరించి తంగళ్లపెల్లి మండలం అంకిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన చింతల రాజు,అలియాస్ రవి అను నతనికి విక్రయించగా,ఈ ముగ్గురిని మంగళవారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ముస్తాబాద్ మండల ఎస్సై జ్యోతి వివరాలు వెల్లడించారు.

# టూరిజం క్లబ్ పోటీలలో ఆవునూరు ప్రథమస్థానం

**ముస్తాబాద్ ప్రభాతవార్త**

మండల స్థాయిలో మంగళవారం నిర్వహించిన యువ టూరిజం క్లబ్ పోటీలలో ఆవునూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రథమస్థానం సాధించారు.ప్రథమస్థానం సాధించినందుకు గాను 10 వేల రూపాయల నగదు అందించారు.

# ఘనంగా వినాయకునికి కుంకుమ పూజలు

**ముస్తాబాద్ ప్రభాత వార్త**



ముస్తాబాద్ మండలము గూడెం గ్రామములో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 17 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యములో మంగళవారం కుంకుమ పూజల కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమములో గ్రామ మహిళా భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొని,వేద మంత్రోచ్చారణ ల మధ్య, గణనాథునికి ప్రత్యేక అర్చనలు చేశారు.గణనాథుని ఆశీస్సులతో గ్రామ ప్రజలు,సుఖ సంతోషాలతో, అష్టఐశ్వా ర్యాలతో వర్ధిల్లాలని యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు కోరారు.కుంకుమ పూజల తదనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

**శాంతియుతంగా శోభాయాత్ర లు నిర్వహించాలి**

**భక్తులు, నిర్వాహకులు అధికారులకు సహకరించాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,**

**ఎస్పీ అశోక్ కుమార్ లతో పరిశీలన**



**రాయికల్ ప్రభాతవార్త:** భక్తి శ్రద్ధలతో రాయికల్ పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. రాయికల్ పట్టణ శివారులోని వాగు వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక ఇతర శాఖల ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎటువంటి సంఘటనలు జరగకుండా శోభయాత్ర, నిమజ్జనం వేడుకలు చేసుకోవాలని కోరారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళికతో వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనానికి కావలసిన, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య సేవలు, అగ్ని మాపక శాఖ, మత్స్యశాఖ, అధికారులు సేవలు అందించాలని, నిమజ్జన ప్రదేశాల్లో పారిశుధ్య పనులు చేయించాలని, భారీ క్రేన్లు, చిన్న క్రెన్ లు, గజ ఈతగాళ్ళు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకోవాలని అవసరమైతే అదనంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణ వాసులతో పాటు భక్తులు, పిల్లలు తరలివచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం వేడుకలు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిఎస్పీ పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత స్వయం ఉపాధి శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి

## డీఆర్డీఓ ఎం. రఘువరన్



**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల యువతీ యువకులు, మహిళా సంఘాల సభ్యులు యూ.బి.ఐ.ఆర్.సె.టీ,సెర్ప్ సంయుక్తంగా నిర్వహించే ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని ఆయా రంగాలలో ఉపాధి పొందాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎం.రఘువరన్ కోరారు.జిల్లా కేంద్రంలోని ఆర్.సె.టీ శిక్షణ కేంద్రంలో ఉచిత కుట్టు శిక్షణ,పుట్టగొడుగుల పెంపకంపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లాలో ఇప్పటివరకు ఆరు రకాల శిక్షణల ద్వారా 173 మందికి శిక్షణ పూర్తి చేశామని,ప్రస్తుతం మూడు రకాల కోర్సులలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత భోజన,వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.కోర్సు పూర్తయిన వారికి అధికారిక ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని,దాని ఆధారంగా బ్యాంకులు,సెర్ప్ గ్రామ సంఘాల ద్వారా స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందిస్తామని వివరించారు.మహిళా సంఘాల సభ్యులు,వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌కుమార్,డైరెక్టర్ బాపు,మెయిన్ బ్రాంచ్ మేనేజర్ విశాల్,సిబ్బంది శ్రీధర్,రాకేష్, వసంత, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి సమీక్షలో అధికారుల తీరుపై పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తి

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**




జగిత్యాల మండల రూరల్ గ్రామాభివృద్ధి సమీక్ష సమావేశంలో జగిత్యాల సహకార సంఘం అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి స్థానిక సమస్యలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మోరపల్లితాటిపల్లి శివారులోని నల్ల గుట్టను తొలగించి ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు చేపట్టడంపై ఆయన తీవ్ర అభ్యంతరం తెలిపారు.గ్రామ పంచాయతీకి ఎలాంటి సమాచారం లేకుండా,తీర్మానం కూడా లేకుండా పనులు చేపట్టడం శోచనీయమని,దీనివల్ల ప్రకృతి వనరులు,భూగర్భ జలాలు దెబ్బతినడమే కాకుండా అటవీ సంపద నాశనమై గుట్ట మట్టి అక్రమ అమ్మకాలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతాంగ సమస్యలపై మాట్లాడుతూ, మోరపల్లి పరిధిలోని దెబ్బతిన్న డి3 ఎస్సా రెస్పీ కేనాల్‌ను ఉపాధి హామీ నిధులతో వెంటనే బాగు చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వం యూరియా బ్యాగులపై రవాణా ఛార్జీలు నిలిపివేయడం వల్ల ప్రతి బ్యాగుపై రైతులకు 30 రూపాయల వరకు అదనపు భారం పడుతోందని వాపోయారు. పేదల సంక్షేమం దిశగా మండలంలోని అర్హులైన నిరుపేదల ఇందిరమ్మ ఇండ్లను ఎల్ 3నుండి ఎల్ 1 వర్గానికి మార్చాలని,దీనిపై ఇప్పటికే అధికారులకు నివేదికలు ఇచ్చామని గుర్తుచేశారు. వానాకాలం సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్నా మత్స్యకారులకు ఇప్పటివరకు చేప పిల్లల పంపిణీ చేపట్టలేదని, గంగపుత్రులను ఆదుకునేందుకు తక్షణమే చేప పిల్లలను పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని,సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

# గణనాథుడిని దర్శించుకున్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో రెడ్డి సంఘం,గంగపుత్రుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్రుల సంఘ సభ్యులు తమ వృత్తిపరమైన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో చేపల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గంగ పుత్రులు, ముదిరాజులకు ప్రభుత్వం సకాలంలో చేపనారు అందించక పోవడంతో ఆశించిన ఫలితాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేపనారు ఎదగడానికి కనీసం పది నెలల సమయం పడుతుందని,ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని చెబుతున్నప్పటికీ అది సరైన సమయానికి మత్స్యకారులకు అందడం లేదని విమర్శించారు. మధ్య దళారులు, కాంట్రాక్టర్ల వ్యవస్థ వల్ల మత్స్యకారులు నష్టపోతున్నారని ,మన వద్ద చేపనారు పెంచే క్షేత్రాలు లేకపోవడంతో మళ్లీ ఆంధ్ర ప్రాంతంపైనే ఆధార పడాల్సి వస్తోందని అన్నారు.కాంట్రాక్టర్లు, దళారులకే నిధులు దోచి పెట్టేలా పరిస్థితి తయారైందని దుయ్యబట్టారు.దళారులకు కాకుండా,ప్రతి చెరువు విస్తీర్ణాన్ని పరిగణనలోకి తీసుకుని దానికి అనుగుణంగా అయ్యే చేపనారు విలువను నేరుగా మత్స్య సహకార సంఘాల సభ్యులకే అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రత్యక్షంగా ఆర్థిక ప్రోత్సాహం అందిస్తే మత్స్యకారులు సకాలంలో నారు కొనుగోలు చేసి,చేపలను వృద్ధి చేసుకుంటూ ఆర్థికంగా బలోపేతమయ్యే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.



జగిత్యాల వార్త



# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు చలిగల్ విద్యార్థిని ఎంపిక

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మినిస్టేడియంలో ఈ నెల 20న నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ ఎంపిక పోటీలలో చలిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దారంగుల రిషిక విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.ఈ నెల 26 నుండి 28 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనే జగిత్యాల జిల్లా బాలికల జట్టుకు రిషిక ప్రాతినిధ్యం వహించనున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్,చలిగల్ గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నీరటి సుకన్య,ఉపాధ్యాయులు విద్యార్థులు రిషికను అభినందించి,రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరోగ్యమైన పాదాలే జీవితానికి బలమైన పునాది

**జగిత్యాల టౌన్,ప్రభాత వార్త :**




ఆరోగ్యమైన పాదాలే మనిషి చురకైన జీవితానికి బలమైన పునాది అని హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద ఆసుపత్రి వైద్యుడు ఆదిత్య సోమయాజి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నీ ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ పాదం, మడమ శస్త్ర చికిత్స నిర్వహించే వైద్యుడు ఆదిత్య సోమయాజి హాజరై పాదం, మడమ సమస్యలు, చికిత్సలో ఆధునిక పురోగతులు తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా వైద్యులు ఆదిత్య సోమయాజి మాట్లాడుతూ పాదం, మడమ సమస్యలు చాలా సాధారణమైనవే అయినప్పటికీ నిర్లక్ష్యం చేయడంతో నొప్పి ఎక్కువగా అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. ఇలాంటి సమస్యలు తరుచుగా కాలు బెనకడం, క్రీడల వచ్చే గాయాలు, మధుమేహంతో సమస్యలు ఎక్కువగా వస్తాయన్నారు. వీటిని ఆరంభ దశలోనే గుర్తించి వైద్యులను సంప్రదించాలన్నారు. సమస్య తీవ్రతరం అయితే శాశ్వత వైకల్యం పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.ఇలాంటి సమస్యలకు ఆధునిక స్కానింగ్ పద్ధతులతో ఖచ్చితంగా సమస్యను గుర్తించి యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో చికిత్సలు అందిస్తున్నామన్నారు. అత్యాధునిక ఇంప్లాంట్లు, త్రీడి ప్రింటింగ్ సాంకేతికతతో క్లిష్టమైన ఎముక విరుగుళ్లు, పాద వికృతుల లోపాలను కూడా సమర్థవంతంగా చికిత్స చేయవచ్చునన్నారు. అవసరమైతే యాంకిల్ జాయింట్ మార్పిడి ద్వారా నడకను మెరుగుపరచవచ్చునన్నారు. ఇలాంటి చికిత్సలు హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో విజయవంతం గా పూర్తి చేయడంతో ఎంతో మంది ఆధునిక పిజియాతెరపి, పునరావాస చికిత్సల తో రోగులు త్వరగా తమ రోజువారీ పనులు, ఉద్యోగం, క్రీడలకు తిరిగి వెల్లుతున్నారన్నారు. ఆరోగ్య వంతమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ పాదం, మడమ నొప్పిని నిర్లక్ష్యం చేయవద్దని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్లు ధనుంజయ, పాలకుర్తి నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# గణేష్ నిమజ్జనానికి భారీ బందోబస్తు

పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జన మహోత్సవం అత్యంత ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా ముగిసేలా అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, తెలిపారు.కమిషనరేట్ పరిధిలో మొత్తం 3,100 గణేష్ విగ్రహాలకు గానూ పకడ్బందీ బందోబస్తు ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. వీటిలో కరీంనగర్ నగర మున్సిపల్ పరిధిలోనే సుమారు 1,000 విగ్రహాలు ఉండగా, వాటిలో దాదాపు 800కు పైగా విగ్రహాలు పట్టణ ప్రధాన రహదారుల మీదుగా నిమజ్జన కేంద్రాలకు తరలివెళ్లనున్నాయని ఆయన వివరించారు.



## ముఖ్యమైన అంశాలు బందోబస్తు వివరాలు

### ప్రధాన నిమజ్జన కేంద్రాలు:

మానకొండూర్ చెరువు: నగర పరిధిలోని దాదాపు 50!! విగ్రహాల నిమజ్జనం ఇక్కడే జరగనుంది.చింతకుంట కెనాల్: దాదాపు 30!! విగ్రహాల నిమజ్జనం ఇక్కడ జరుగుతుంది.కొత్తపల్లి చెరువు: మిగిలిన సుమారు 20!! విగ్రహాల నిమజ్జనం ఇక్కడ కొనసాగుతుంది.

భారీ, ఎత్తైన విగ్రహాలను మానకొండూర్ చెరువు, చింతకుంట కెనాల్‌లలో నిమజ్జనం చేయడానికి క్రేన్లు, లైటింగ్ తదితర ఏర్పాట్లను పూర్తి చేశారు.

## భారీ పోలీసు బలగాల మోహరింపు:

నిమజ్జన విధుల కోసం కమిషనరేట్ వ్యాప్తంగా మొత్తం 850 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని విధుల్లో నియమించామన్నారు ప్రధాన చౌరస్తాలు, సమస్యాత్మక కూడళ్ల వద్ద స్టాటిక్ పికెట్లు, పుషింగ్ పార్టీలతో పాటు పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం పర్యవేక్షి స్తాయని తెలిపారు సున్నితమైన ప్రాంతాలు, ప్రార్థనా మందిరాల వద్ద ప్రత్యేక బందోబస్తు, ఎత్తైన భవనాలపై రూఫ్‌టాప్ పార్టీలను ఏర్పాటు చేశారు.

అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు స్ట్రైకింగ్ ఫోర్స్, రిజర్వ్ ఫోర్స్ బలగాలను రంగంలోకి దించామన్నారు పూర్తి స్థాయి ట్రాఫిక్ అడ్వైజరీని ప్రజల సమాచారం నిమిత్తం విడుదల చేస్తున్నారు.

## ప్రజలు, ఉత్సవ కమిటీలకు సూచనలు:

గణేష్ నిమజ్జన వేడుకలను శాంతియుతంగా, ఉత్సాహభరితంగా జరుపుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలగకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.డీజేలు భారీ సౌండ్ సిస్టమ్‌ల శబ్ద తీవ్రత విషయంలో నిర్దేశిత నిబంధనలు పాటించాలి. వృద్ధులు, చిన్నారులు, ఆసుపత్రుల ప్రాంతాలలో శబ్ద కాలుష్యం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది సూచనలను తూచా తప్పక పాటించి, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీపీ గౌష్ ఆలం కోరారు.

# కరీంనగర్ వార్త

## డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త



మండలంలోని రేణికుంట గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ ప్రజలకు డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు పాల్గొని అర్హులైన గ్రామ ప్రజలకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూ, డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు మాజీ ఫైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,వార్డు సభ్యులు,బోయిని శంకరయ్య,కొర్రి వంశీ, పోతుగంటి అనిల్, బావండ్ల ప్రవీణ్, కనపర్తి చంద్రశేఖర్ మరియు ఆర్.ఐ శేఖర్ జి.పి.ఓ అనిల్ రేషన్ డీలర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వెయిట్‌లిఫ్టింగ్ జిల్లా స్థాయి ఎంపికలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త




ఖేలో ఇండియా మహిళల వెయిట్‌లిఫ్టింగ్ లీగ్2లో భాగంగా కరీంనగర్ జిల్లా స్థాయి ఎంపికలు మండలం లోని రామకృష్ణ కాలనిలో గల వాగేశ్వరీ ఫార్మసూటికల్ కళాశాల లో నిర్వహించారు. సుమారు 120 మంది క్రీడాకారిణులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డా. జి. శ్రీనివాస్ రెడ్డితో పాటు డా. డి. శ్రీనివాస్ రెడ్డి, డా. ఆర్. రామకృష్ణ, వి. శ్రీధర్, ఏ. శంకర్ తదితరులు పాల్గొని క్రీడాకారిణులను అభినందించారు. సెప్టెంబర్ 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణులు హాజరుకానున్నారు.

# రైతులు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సీనియర్ సివిల్ న్యాయమూర్తి యశ్వంత్ సింగ్



కొత్తపల్లి సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

రైతులకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఎప్పుడూ అండగా ఉంటుందని, సంస్థ ద్వారా లభించే ఉచిత న్యాయ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి యశ్వంత్ సింగ్ పిలుపునిచ్చారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివ కుమార్ అనుమతితో కొత్తపల్లి మండల రైతు వేదికలో మంగళవారం ఖిరైతు నేస్తంఖి కార్యక్రమంలో భాగంగా "న్యాయ విజ్ఞాన సదస్సు" నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్థికంగా వెనుకబడిన రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు కోర్టు ఖర్చులు భరించలేకపోతే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయవాదిని, లీగల్ కౌన్సెలింగ్‌ను అందించనున్నట్లు తెలిపారు. సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని సూచించారు. పట్టాదారు పాస్‌పుస్తక హక్కు, భూసేకరణ చట్టం ద్వారా తగిన నష్టపరిహారం, పునరావాసం పొందే విధానాన్ని వివరించారు. కౌలు రైతులకు సంక్షేమ పథకాలు, కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా తక్కువ వడ్డీ రుణాలు, ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వేధింపుల నుండి రక్షణ గురించి అవగాహన కల్పించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఖిఫసల్ బీమా యోజనఖి ద్వారా బీమా పరిహారం పొందవచ్చని, నాణ్యత లేని విత్తనాలు, కల్తీ ఎరువులపై వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించవచ్చని తెలిపారు. పంట వ్యర్థాలను కాల్చి వాతావరణ కాలుష్యాన్ని పెంచవద్దని కోరారు. భూ వివాదాలు, బ్యాంక్ రుణాల సమస్యల పరిష్కారానికి లోక్ అదాలత్‌లను ఆశ్రయించాలని, కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా ఖిటెలిలాఖి, యల్.యస్.యం.యస్. (లిళీలీళీ) పోర్టల్ డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు ఏ. కిరణ్ కుమార్, సిహెచ్. చంద్రప్రకాష్ రెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. మోనిక, జిల్లా వ్యవసాయ అధికారి బి. ఛత్రు నాయక్, కొత్తపల్లి మండలం అధికారి కే. సంతోష్ కుమార్, చింతకుంట రైతు సంఘం అధ్యక్షులు శంకరయ్య, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం

.. 1.50 కోట్ల తో ఘనంగా ఏర్పాట్లు చేశాం..

భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు.

. కరీంనగర్, ప్రభాతవార్త

:నగరంలో గణేష్ నిమజ్జనం, శోభూత్ర ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా స్వర్వం సిద్ధం చేసి...నగరపాలక సంస్థ ద్వారా గతం కంటే ఘనంగా ఏర్పాట్లు చేశామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో బుధవారం జరగనున్న గణేష్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా మంగళవారం రోజు మేయర్ కొలగాని శ్రీనివాస్, డివ్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, అధికారులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి టవర్ సర్కిల్, రాంనగర్, కామాన్ ప్రాంతంలో పర్యటించారు. నిమజ్జనం ఉత్సవాల ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. ప్రధాన గణేష్ పాయింట్ అయిన టవర్ సర్కిల్ పరిసరాల్లో పర్యటించి...చేస్తున్న ఏర్పాట్ల పై అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా గణేష్ పాయిట్లతో పాటు నిమజ్జనం పాయిట్ల వద్ద ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. టవర్ సర్కిల్ గణేష్ పాయింట్ ను పూలతో, చక్కటి లైటింగ్ సిస్టమ్ తో సుందరంగా అలంకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కొత్తపల్లి మానకొండూర్ చెరువులు, చింతకుంట కెనాల్ నిమజ్జనం పాయింట్ల వద్ద చేస్తున్న ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. నిమజ్జనం ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసేలా అధికారులకు, సిబ్బందికి సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.... గణేష్ విగ్రహాలు ప్రశాంత వాతావరణం లో నిమజ్జనం అయ్యేలా కరీంనగర్ నగరపాలక సంస్థ ద్వారా మా పాలకవర్గం గతం కంటే ఘనంగా ఏర్పాట్లు చేసిందన్నారు. 1.50 కోట్ల రూపాయల నిధులను కేటాయించి... నగరంలోని టవర్ సర్కిల్, రాంనగర్, కామాన్ తదితర గణేష్ పాయింట్లతో పాటు కొత్తపల్లి, మానకొండూర్, చింతకుంట, మరియు బొమ్మలు, దుర్గెడ్, గోపాల్ పూర్ నిమజ్జనం పాయిట్ల వద్ద అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ప్రధానంగా నగరంలోని టవర్ సర్కిల్ ప్రాంతం ప్రధాన గణేష్ శోభయాత్ర పాయింట్ కాబట్టి... చిన్న భారీ విగ్రహాలన్ని అదే పాయింట్ నుండి నిమజ్జనానికి బయలుదేరుతాయి కాబట్టి టవర్ సర్కిల్ పాయింట్ లో భారీగా ఏర్పాట్లు చేశామని తెలిపారు.వచ్చే భక్తులకు ప్రధానంగా త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. వినాయక మండపాల నిర్వాహకులు, భక్తు లందరూ ఉత్సవ కమిటీలకు, అధికార యంత్రాంగానికి సహకరించి గణేష్ నిమజ్జన శోభయాత్ర ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పేరేటర్లు వాసాల రమేష్, బోయినపల్లి ప్రవీణ్ కుమార్, వంగల పవన్, కో ఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ, బర్బీర్ సింగ్, హిందు ఉత్సవ కమిటీ సభ్యులు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేడే.. నిమజ్జనోత్సవాలు.. షరతులు వర్తిస్తాయి..

## డిజె మోతల జోషే వేరప్ప.. అదుపుతప్పితే శిక్షలు తప్పవప్ప.. పోలీస్

**జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:** భారతదేశం నలుమూలాల ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా పల్లెలు మొదలుకుని పట్టణాల వరకు గత తొమ్మిది రోజులుగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సబ్బండ వర్గాల ప్రజలు అటు ఇండ్లలో, వారి వీదుల్లో నాలుగ బజార్ల కూడళ్లలో చందాలు పోగుచేసుకుని ఏళ్ల తరబడిగా వస్తున్న వినాయక మంటపాలు ఏర్పాటు చేసి లక్షలాది రూపాయలకు ఎక్కడ ఖర్చుకు బయపడకుండా మంటపాల ఏర్పాటు మొదలుకుని గణనాథుని భారీ కోరుకున్న విగ్రహాలు.. మిరిమిట్లు గోలిపే అలంకరణలు, నవరాత్రులు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు మహాఅన్నదాన కార్యక్రమాలు 9/12 గంటలు డిజె మైక్ మోతలతో దశదిశల నవరాత్రి ఉత్సవాలు మైకుల భక్తి పాటలు హోరెత్తించాయి. నవరాత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో చిన్న, పెద్ద వయస్సుతో నిమిత్తం లేకుండా విశేష పూజలు నిర్వహించి నేడు బుధవారం కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల పాత జిల్లా పరిధిలోని వేలాది గ్రామాలు, పట్టణాలు, మున్సిపాలిటీల పరిధిలో గణేషుని నిమజ్జనోత్సవాలకు ఎక్కడిక్కడ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు లోబడి ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, అసిస్టెంట్ పోలీస్ కమీషనర్లు మొదలుకుని సర్కిల్ ఇన్స్ పెక్టర్ల వరకు 10 రోజులుగా అటు పట్టణాలలో, ఇటు గ్రామాలలో అధికార ప్రభుత్వ యంత్రాంగానికి, వివిధ శాఖల అధికారులకు పటిష్టమైన ఆదేశాలు జారీ చేసారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చెరువులు, కుంటలు, కాలువలలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు మంగళవారం సాయంత్రం వరకు సకాల విధంగా ఏర్పాట్లు చేసారు. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ అలం, హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వాసంశెట్టి మాధవి, సర్కిల్ ఇన్స్ పెక్టర్లు ఎస్ రామకృష్ణ గౌడ్, పులి వెంకట్, కర్ణాకర్, శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో వందలాది మంది పోలీసులు పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు. జమ్మికుంట మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమీషనర్ మల్లిఖార్జున స్వామి, హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, కమీషనర్ కిషన్‌తో పాటు గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, వినాయక మంటపాల అధ్యక్ష, కార్యదర్శులు ఎక్కడిక్కడ నిమజ్జనోత్సవాలకు పూర్తయ్యాయి.

### నవరాత్రి వేడుకల్లో డిజెల మోతలు తప్పలేదు..

గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఎలాంటి ఆటంకాలు, అవరోదాలు లేకుండా ప్రశాంత వాతవారణంలో జరుపుకోవాలని కరీంనగర్ పాత జిల్లా పరిధిలో అధికారులు జారీ చేసిన నవరాత్రి ఉత్సవాలకు రెండు, మూడు రోజుల ముందే సుదూర ప్రాంతాలలో కొనుగోలు చేసిన భారీ వినాయక విగ్రహాలను యువకులు, ఆయా గణపతి ఉత్సవాల నిర్వాహకులు భాజాభజంత్రిలతో, డిజె సౌండ్ మోతలతో భారీ వాహానాల కాన్వాయ్‌తో అంబరాన్నంటే సంబరాలతో వారు చేసిన విన్యాసాలు దశదిశలు దద్దరిల్లిపోయాయి. అక్కడక్కడ మండపాలలో డిజె సౌండ్‌ల మోతలు తప్పలేదు. గతంలో మాదిరికంటే ఈ యేడు పిల్లలు, యువకులు వినాయక మంటపాల నిర్వాహకులు ఒక వాడలో ఒకటి మంటపం ఏర్పాటు చేసేకాద.. రెండు మంటపాలు ఏర్పాటు చేసారు. ఎక్కడ ఖర్చులకు నిర్వాహకులు వెనుకాడలేదు. వ్యాపార కేంద్రమైన జమ్మికుంట, జగిత్యాల, కరీంనగర్,



పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, గోదావరిఖనిలాంటి పట్టణాలలో వినాయక మంటపాల వద్ద ప్రతిష్టించిన నాటి నుండి తొమ్మిది రోజుల పాటు పలు చోట్ల నిత్య మహాఅన్నదానాలు.. సాయంత్రం వేళ అల్పాహారాలు, భక్తులకు పెట్టడం విశేషం.

### వరుణతో.. భువిపై కాలుమోపిన వినాయకుడు..

వినాయక చవితి 14వ తేది సోమవారం వినాయక విగ్రహా ప్రతిష్టకు రెండు గంటల ముందే కరీంనగర్ పాత జిల్లా పరిధిలో ఒక్కసారిగా ఎడతెరపి లేకుండా అతిభారీ వర్షానికి చెరువులు, కుంటలు, కాలువల్లోకి వినాయక విగ్రహాలు చేసే అన్ని నీళ్ల రావడం ఆ రోజు కురిసిన ఆ వర్షం.. జిల్లాలో పత్తి, మిర్చి, మొక్కజొన్న, వరి పంటల రైతాంగానికి లక్షలాది కోట్ల సంపదను చేకూర్చిపెట్టాయి. వరుణదేవునితో కలిసి వచ్చి భూమిపై అడుగుపెట్టిన వినాయకున్ని రైతులు ఘనంగా పూజించారు.

### నిమజ్జనంలో షరతులు వర్తిస్తాయి.. పోలీస్

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బుధవారం జరుగనున్న నిమజ్జనోత్సవంలో వినాయక మంటపాల నిర్వాహకులు విగ్రహాలను నిమజ్జనం చేసే ఆచారంలో సాంప్రదాయబద్దంగా మసలుకోవాలని ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం సూచించిన షరతులు వర్తిస్తాయని హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి నిర్వాహకులకు గుర్తుచేసారు. ఎట్టి పరిస్థితుల్లో డిజె సౌండ్ సిస్టిం వాడవద్దని, వేడుకల్లో భక్తి పాటలు, సాంప్రదాయ వాయిద్యంకే అవకాశం ఉంటుందన్నారు. మద్యం సేవించరాదు.. రోడ్లపై ఎదుటివారికి ఇబ్బందులు కలగకుండా అధికారులు సూచించిన వరుసక్రమంలో భక్తిశ్రద్ధలతో ముందుకు సాగాలన్నారు. నిమజ్జనానికి అరకిలో మీటర్ ముందుగానే విగ్రహం వెంట ఈత వచ్చిన నలుగురు వ్యక్తులు మాత్రమే వెంట ఉండి నీటికి కొంత దూరం వరకు వెళ్లి నిమజ్జనం చేసే సిబ్బందికి విగ్రహాన్ని అప్పగించి పక్కకు తప్పుకోవాలని ఎసిపి సూచించారు. నీళ్ల వద్దకు పిల్లలు, ఈతరాని వారు అనారోగ్యంగా ఉన్నటువంటి వృద్దులు, శబ్దాల రణగోళల మధ్యకు రాకూడదన్నారు. విద్యుత్ వైర్లు, విద్యుత్ కనెక్షన్‌లు జాగ్రత్తగా ఏ వాహానానికి ఆ వాహనం ఒక్కరే సరిచూసుకోవాలని ఎసిపి మాధవి, సిఐ రామకృష్ణగౌడ్‌లు సూచించారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సిపి గౌస్ అలం పర్యవేక్షణలో వినాయక మంటపాలపై టెక్ నిఘా, బయోట్యాగింగ్‌లతో గణేష్ మంటపాలపై పోలీసులు సంకేతిక నిఘా ఏర్పాటు చేసి సిపి ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. షరతులు అన్ని విగ్రహాలకు వర్తిస్తాయని, మైక్ శబ్దాల జోష్‌లో నిబందనలు అతిక్రమిస్తే శిక్షలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# నాయిని చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నవరాత్రులు పూజింపబడిన విగ్నేశ్వర స్వామి వారి నిమర్జనం ఏర్పాట్లను నాయిని చెరువు వద్ద పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నవరాత్రులు ఎంత భక్తి శ్రద్ధలతో గణనాథుని పూజించుకున్నారో అలాగే రేపు జరిగేటటువంటి నిమర్జనం కూడా అంతే సంతోషంగా అదే భక్తి శ్రద్ధలతో అందరూ దర్శించుకుని సమయానుకూలంగా బయల్దేరి నిమర్జనం పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి కౌన్సిలర్లు పొనగంటి విష్ణు,పొనగంటి రాము, సీఐ రామకృష్ణ గౌడ్

# కమలాపూర్ లో కన్నులపండువగా గణపతి మండపంలో దీపారాధన

**కమలాపూర్: ప్రభాత వార్త**

.కమలాపూర్ మండల కేంద్రంలో విశ్వ సాయి యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక గణపతి మండపంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక దీపారాధన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మహిళలంతా దీపాలు వెలిగించి, భక్తి గీతాలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.ఈ కార్యక్రమంలో లత, రమాదేవి, కళ్యాణి, వరలక్షి మ్మ, సుమలత, లలిత, సరిత, సంగీత, విజయ, సుజాత, మంజుల, రాజేశ్వరి, సరళ, పుష్ప, సంధ్య తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విశ్వ సాయి యూత్ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.



హుజూరాబాద్ వార్త



# మ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు.. కొత్త తెల్ల బంగారం రాక..

## క్వింటాకు 7272 ధర.. రైతును సన్మానించిన మార్కెట్ పాలకవర్గం..

**జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉన్నప్పటికి అదృష్టవశాత్తు కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి ప్రాంతాలలో గతంలో కంటే ఈ యేడు పత్తి పంటలు రైతులు ఆశించిన విధంగా చేతికి రాబోతున్నాయి. అందులో భాగంగానే ఈ యేడు 25రోజుల ముందుగానే పత్తి పంట చేతికి రావడం మార్కెట్ వర్గాలు హర్షం వ్యక్తం అవుతుంది. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం మర్రివానిపల్లి గ్రామానికి చెందిన కలాల గణపతి రెడ్డి ఇదే గ్రామానికి చెందిన పైండ్ల తిరుపతిరెడ్డి, సిరిసేడు గ్రామానికి చెందిన బీనవేని కొమురయ్య ముగ్గురు రైతులు నిండు వేసవి కాలం మే మాసంలో భూమిని తడిపి పత్తి పంట వేయడంతో పత్తి పంట పండి తెల్లబంగారం మంగళవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు విక్రయానికి వచ్చింది.

కొత్త పత్తి మార్కెట్‌కు రావడంతో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేషం, అడ్తిదారుల సంఘం నాయకులు రైతులను సాదారంగా ఆహ్వానించి కొత్త పత్తికి కొబ్బరికాయలు కొట్టి, ముగ్గురు రైతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మార్కెట్‌కు వచ్చిన కొత్త పత్తిని పట్టణానికి చెందిన మురళి కృష్ణ ట్రేడర్స్, మల్లిఖార్జున ట్రేడర్స్‌కు చెందిన ఖరీదుదారులు గరిష్టంగా క్వింటాకు 7272 రూపాయలు, కనిష్టంగా 7011 రూపాయలు వేలం పాట ద్వారా కొనుగోలు చేసారు. అనంతరం మార్కెట్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ జమ్మికుంట మార్కెట్‌లో లైసెన్స్‌లు పొందిన వ్యాపారస్తులతో పాటు ఇతర ప్రాంతాలలోని లైసెన్స్‌లు పొందిన ఖరీదు వ్యాపారస్తులు జమ్మికుంట మార్కెట్‌కు వచ్చి పత్తి కొనుగోళ్లు చేసుకోవచ్చని ఆమె వెల్లడించారు. పోటితత్వం వల్ల వేలం పాటలో రైతులకు మద్దతు ధర కంటే ఓ వంద రూపాయలు ఎక్కువగా లభిస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేసారు. రైతులు తాము పండించిన పత్తి పంటతో పాటు అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి ప్రభుత్వ కనీస మద్దతు ధరలకు అమ్ముకోవాలని మార్కెట్ చైర్‌పర్సన్ స్వపన విజ్ఞప్తి చేసారు. గ్రామాలలో దళారులను నమ్మి మోసపోవద్దని నేరుగా మార్కెట్‌లోనే అమ్ముకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి కార్యదర్శి రాజా, మార్కెట్ పాలకవర్గ సభ్యులు, అడ్తిదారుల సంఘం నాయకులు, సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి ముమ్మర ఏర్పాట్లు

## సర్పంచ్ సతీష్

**కమలాపూర్: ప్రభాత వార్త**

.కమలాపూర్ మండల కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధ, గురువారాల్లో జరగనున్న వినాయక నిమజ్జనానికి అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు.గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ ఆధ్వర్యంలో నిమజ్జన వేదిక వద్ద ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. సుమారు 60కి పైగా వినాయక విగ్రహాల నిమజ్జనానికి అనువుగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, నిమజ్జనం ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు గ్రామ పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉండి పర్యవేక్షి స్తారని సర్పంచ్ సతీష్ పేర్కొన్నారు. భక్తుల భద్రతకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, భక్తులు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిమజ్జన వేడుకల్లో పాల్గొనాలని కోరారు.కాగా, నిమజ్జన ఏర్పాట్లను కమలాపూర్ ఈబీవీ నవీన్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు

# పర్యావరణహిత వేడుకలకు రోల్ మోడల్‌గా టీచర్స్ కాలనీ !

### గణేషుని వద్ద ప్లాస్టిక్ రహితంగా మహా అన్నప్రసాద వితరణ
### స్టీల్ పాత్రల వాడకంతో పర్యావరణ పరిరక్షణకు కౌన్సిలర్ కుమార్ దంపతుల శ్రీకారం
### పలువురిని ప్రశంసలు, అభినందనలు వ్యక్తం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పండుగలు, వేడుకల్లో విరివిగా వాడే ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణం కలుషితమవుతున్న తరుణంలో.. పెద్దపల్లిలోని టీచర్స్ కాలనీ ఓ అద్భుతమైన మార్పునకు వేదికైంది. సమాజానికి ఆదర్శం గా నిలిచేలా ఇక్కడ సరికొత్త సంప్రదాయానికి తెరలేపారు. 5వ వార్డు గణేశ్ మండపం వద్ద నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ప్లాస్టిక్, పేపర్ ప్లేట్లకు పూర్తిగా మంగళం పలికారు. కేవలం స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులను మాత్రమే ఉపయోగిస్తూ పర్యావరణ హితంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. స్థానిక కౌన్సిలర్ గుజ్జుల కుమార్ సౌజన్య దంపతులు దాతలుగా వ్యవహరిస్తూ ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

### ఇటీవల క్షేత్రస్థాయిలో కమిషనర్ పరిశీలన...

ఈ వినూత్న కార్యక్రమం గురించిన సమాచారం తెలుసుకున్న పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ ఇటీవల స్వయంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. గణనాథుడిని దర్శించుకున్న ఆయన, అనంతరం భక్తులకు భోజనాలు వడ్డిస్తున్న తీరును, స్టీల్ పాత్రల వాడకాన్ని పరిశీలించారు. నేటి సమాజంలో ప్లాస్టిక్ వాడకం పెరిగి భూమికి ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఒక సామూహిక వేడుకలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి, పునర్వినియోగ స్టీల్ సామగ్రిని వాడటం ఎంతో గొప్ప విషయమని కౌన్సిలర్‌ను అభినందించారు.

### పరిశుభ్రతకు పెద్దపీట...

అన్నప్రసాదం తిన్న తర్వాత ప్లేట్లను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా, ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సేకరించి శుభ్రం చేసేలా నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. దీంతో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా అన్నదాన ప్రాంగణం ఎంతో శుభ్రంగా, ప్రశాంతంగా కనిపిస్తోంది. ఒకవైపు భక్తుల ఆకలి తీరుస్తూనే, మరోవైపు పర్యావరణాన్ని కాపాడుకోవాలనే సామాజిక బాధ్యతను చాటుతున్న గుజ్జుల కుమార్ సౌజన్య దంపతుల సేవలను స్థానికులు, భక్తులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. కాగా 8వ రోజు మంగళవారం ఇదే తరహాలో గణేషుని మండపం వద్ద సుమారు 2వేల మంది వరకు అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిడుగు సంపత్, బండ లింగా రావు, రాజిరెడ్డి, రామిడి తిరుపతి రెడ్డి, కాసనగొట్టు అశోక్, మాదారపు ఆంజనేయ రావు, కోల మల్లయ్య, చంద్రం, నల్లాల సంపత్, తిరుపతి రావు, పల్లెపాటి కిరణ్ తదితరులున్నారు.



## మహిళల భద్రతే షీ టీమ్ లక్ష్యం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మహిళలు, బాలికల భద్రతకు షీ టీమ్ ప్రత్యేక నిఘా కొనసాగిస్తుందని పెద్దపల్లి షీ టీమ్ సభ్యులు తెలిపారు. రామగుండం సీపీ ఆదేశాల మేరకు షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే వ్యక్తిగత భద్రతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అపరిచిత వ్యక్తుల పట్ల వ్యవహరించాల్సిన తీరు, పోక్సో చట్టం, విద్యార్థుల ప్రవర్తనా నియమాలపై వివరించారు. ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మహిళలకు ఏదైనా ప్రమాదం ఎదురైనా, బెదిరింపులకు గురైనా వెంటనే 100/112కు ఫోన్ చేయాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే 1930కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రయాణ సమయంలో మహిళలు భద్రత కోసం టీ సేఫ్ యాప్‌ను వినియో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ అశోక్, ఉపాధ్యాయులు, షీ టీమ్ సభ్యులు మోనిక పాల్గొన్నారు.

## చేనేత పెన్షన్లకు
## కఠిన నిబంధనలను సడలించాలి...

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** కఠిన నిబంధనలను సడలించి చేనేత కార్మికులందరికీ పెన్షన్లు అందించాలని పెద్దపల్లి మండలంలోని పెద్ద బొంకూరు చేనేత కార్మికులు, పద్మశాలి కుల బాంధవులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను కలిసి చేనేత కార్మికులు వెంగళ కనకయ్య, నాగుల మల్లేష్, మిట్టపల్లి శ్రీనివాస్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తమ గోడును వెళ్లబోసుకుంటూ, తరతరాలుగా చేనేత వృత్తినే నమ్ముకుని బతుకులాడిస్తున్నామని, స్థానిక జౌళి పరిశ్రమల్లో కూలీలుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. 50 ఏళ్లు నిండిన అర్హులైన చేనేత కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ తమలాంటి పేదలకు పెద్ద దిక్కుగా నిలుస్తోందని చెప్పారు. అయితే జియో ట్యాగింగ్ పూర్తి కావాలనే కొత్త నిబంధన తెరపైకి రావడంతో తమకు పెన్షన్లు అందుతాయో లేదోనని తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు. సొంతంగా మగ్గాలు లేక, కేవలం ఇతరుల పరిశ్రమల్లో కూలీలుగా పనిచేసే తమలాంటి వారికి ఈ జియో ట్యాగింగ్ నిబంధన శాపంగా మారుతుందని వాపోయారు. కాబట్టి ఎలాంటి నిబంధనల అడ్డంకులు లేకుండా చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి ఒక్క అర్హులైన కార్మికుడికి నిరంతరాయంగా పెన్షన్ అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.



## గర్భిణీ కుటుంబానికి భగవతీ చేయూత..

**ఎన్టీపీసీ,ప్రభాతవార్త:** భర్తను కోల్పోయి జీవనాధారం లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద గర్భిణీ మహిళ కుటుంబానికి శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ అండగా నిలిచింది. విలేజ్ రామగుండానికి చెందిన బింగి తిరుమల గర్భిణీ కాగా, ఆమెకు మూడేళ్ల చిన్నారి, వృద్ధురాలైన అత్తమ్మ ఉన్నారు. గత నెలలో అనారోగ్యంతో భర్త మృతి చెందడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. విషయం తెలుసుకున్న శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో, మేకల శ్రీధర్ యాదవ్ సహకారంతో తక్షణ సాయంగా నెలకు సరిపడ నిత్యావసర సరుకులు, 25 కిలోల బియ్యం, రూ.2,000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ.. కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సహాయం అందించామని, భవిష్యత్తులోనూ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కంకటి రవి గౌడ్, పైడ సాయి కుమార్, జూల విజయ్, తాడిశెట్టి ప్రవీణ్ పాల్గొన్నారు.

## నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలి

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త** నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని గణేశ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం జరిగే గణేష్ నిమజ్జనానికి మండలంలోని ప్రజలు పోలీసువారికి సహకరించాలని వారు కోరారు నిమజ్జనానికి వెళ్లే వాహనాలు జాగ్రత్తగా నడపాలని డిజేలు నిషేధించబడ్డాయని ఎవరైనా డీజే పెడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ ఓదెల మండల ఎస్సై సనత్ కుమార్ స్థానిక సర్పంచ్ బంగారి రమేష్ మండల మాజీ అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ తదితరులున్నారు



పెద్దపల్లి వార్త



## భావ ప్రకటన స్వేచ్ఛ అసత్యాల ప్రచురణకు కాదు
### కల్పిత నాయకుడు పుస్తకం ఒక పెద్ద కల్పితం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** భావ ప్రకటన స్వేచ్ఛ అసత్యాల ప్రచురణకు కాదని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి కన్వీనర్ పల్లె శాంతి రాజ్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పల్లె శాంతిరాజ్ మాట్లాడుతూ.. సమాజానికి అసలైన నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్‌పై రాసిన "కల్పిత నాయకుడు" పుస్తకం పూర్తిగా కల్పితమని తేల్చిచెప్పారు. భావ ప్రకటన స్వేచ్ఛ సత్యాలను వెలుగులోకి తేవడానికి ఉపయోగపడాలి తప్ప అసత్యాలను ప్రచారం చేయడానికి కాదని హితవు పలికారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వం, విద్య ప్రాధాన్యతను యువతలోకి తీసుకెళ్లేందుకు గత ఐదు దశాబ్దాలుగా తమ సంఘం నిరంతరం శ్రమిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్ర సదానందం, ఏఐఎస్ఎఫ్ నాయకులు లెనిన్, సీపీఐ పట్టణ కార్యదర్శి నవీన్, కేపీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఎస్సీ ఎస్టీ యువజన సంఘం జనరల్ సెక్రెటరీ న్యాసరి ఆదిత్య, ఆరేపెల్లి నరేష్, పల్లె క్రాంతి, మనోహర్, రాకేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా రహదారికి మరమ్మతులు..
### సర్పంచ్ మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** నిమజ్జన సమయంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా రహదారికి మరమ్మతులు చేపట్టామని సర్పంచ్ మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో గణపతి నిమజ్జన వేడుకలను పురస్కరించుకుని ముందస్తు ఏర్పాట్లు ముమ్మరంగా సాగాయి. నిమజ్జనానికి వెళ్లే భక్తులు, యువత సురక్షితంగా చెరువు వద్దకు చేరుకునేలా చెరువు వరకు ఉన్న దారిలో సర్పంచ్ మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేకంగా మరమ్మతు పనులు పూర్తి చేశారు. మార్గంలోని గుంతలను పూడ్చివేసి రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా రోడ్డును సిద్ధం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం ముందుచూపుతో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిమజ్జనోత్సవానికి భారీ సంఖ్యలో జనం తరలివచ్చే అవకాశం ఉన్నందున రోడ్డు మార్గం సులభతరంగా ఉండేలా చూశామన్నారు. గ్రామస్థుల అందరి సహకారంతో ఈ పవిత్ర వేడుకను ప్రశాంతంగా, భక్తిభావంతో విజయవంతం చేస్తామని భరోసానిచ్చారు. ఈ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, నిమజ్జన రోజున భక్తులకు కావాల్సిన ఇతర వసతులపై అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుమార్, గ్రామ కార్యదర్శి అశోక్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గెలల కోతకు వచ్చిన
# ఆయిల్‌పామ్ తోటలు!

**తొలి విడతలో 5.4 మెట్రిక్ టన్నుల గెలల సేకరణ**

**ఐదుగురు రైతుల నుంచి ఆయిల్‌ఫెడ్ కొనుగోళ్లు**

**90 శాతం వరకు రాయితీలతో సాగుకు ప్రోత్సాహం**

**రైతులకు స్థిరమైన ఆదాయానికి ఆయిల్‌పామ్ దోహదం**

**వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రియదర్శిని**

**చొప్పదండి, ప్రభాతవార్త:** చొప్పదండి మండలంలో ఆయిల్‌పామ్ సాగు చేసిన రైతులకు గెలల కోత రూపంలో ఆదాయం అందడం ప్రారంభమైంది. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో 2023 జనవరిలో నాటిన ఆయిల్‌పామ్ మొక్కలు ప్రస్తుతం దిగుబడికి రావడంతో మండలంలోని పలు గ్రామాల్లో గెలల కోత ప్రారంభమైంది. మంగళవారం వివిధ గ్రామాల్లోని ఆయిల్‌పామ్ తోటల్లో గెలల కోతను పూర్తి చేసి, తొలి విడతగా ఐదుగురు రైతుల నుంచి 5.4 మెట్రిక్ టన్నుల ఆయిల్‌పామ్ గెలలను ఆయిల్‌ఫెడ్ ద్వారా సేకరించారు.గెలల కోత, సేకరణ ప్రక్రియను వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు క్షేతస్థాయిలో పరిశీలించారు. రైతులు పండించిన గెలలను నాణ్యతా ప్రమాణాల మేరకు సేకరించి మార్కెటింగ్ ప్రక్రియ చేపట్టారు. ఆయిల్‌పామ్ తోటలు దిగుబడికి రావడంతో ఈ ప్రాంత రైతుల్లో పంటపై ఆసక్తి మరింత పెరుగుతోంది.



రాయితీలతో ప్రోత్సాహం

ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు రకాల రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఒక్కో ఆయిల్‌పామ్ మొక్కను 90 శాతం సబ్సిడీతో రూ.20కే రైతులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 70 నుంచి 90 శాతం వరకు రాయితీపై డ్రిప్ పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. సాగు నిర్వహణకు సంబంధించి ఎకరానికి సంవత్సరానికి రూ.4,200 చొప్పున నాలుగేళ్లపాటు నిర్వహణ ఖర్చులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రియదర్శిని, నియోజకవర్గ ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి, చొప్పదండి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి రమ్య జ్యోత్స్న, ఉద్యాన విస్తరణ అధికారి ప్రభాకర్, ఆయిల్‌ఫెడ్ అధికారి నిశాంత్, మహీంద్ర డ్రిప్ కంపెనీ సిబ్బంది మహేందర్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## చదరంగం టోర్నమెంట్లో ప్రతిభ కనబరుస్తున్న శౌర్య

**చొప్పదండి,ప్రభాతవార్త:** సోమవారం రోజున కరీంనగర్ ఓల్డ్ బజార్ 3వ గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో చెస్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ టోర్నమెంట్లో చొప్పదండి సిద్ధార్థ స్కూల్ విద్యార్థి కొలిమికుంట గ్రామానికి చెందిన ఆకుల శౌర్య 4 రౌండ్స్ కి 3 రౌండ్స్ విజేతగా గెలుపొందాడు. కరీంనగర్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు చేతుల మీదుగా సర్టిఫికెట్, షీల్డ్ అందుకోవడం జిల్లా కె ఆదర్శంగా శౌర్య నిలిచాడు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ చెస్ ఒక మైండ్ గేమ్ చెస్ ఆడే విద్యార్థుల్లో మైండ్ చాలా షార్ప్ గా ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిద్ధార్థ స్కూల్ చైర్మన్ దాసరి శ్రీ పాల్ రెడ్డి స్కూల్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. జీనియస్ కోచ్ అనూప్ అభినందించారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**మల్యాల,ప్రభాత వార్త:** మల్యాల మండలం కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు దొంతర వేణి శేఖర్ తండ్రి లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను మంగళవారం టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ లు పరామర్శించి సంతాపం తెలిపారు, మండలం నాయకులు జనగం శ్రీనివాస్ జనగం శ్రీనివాస్, పోతారం సింగల్ విండో మాజీ అధ్యక్షులు సాగర్ రావు, నాయకులు గడ్డం రాజేశ్వర్, పోతరాజు శ్రీనివాస్, అరుణ్ ,నవీన్ శ్రీనివాస్, సత్తన్న ,చందు, రవి, సలీం పాల్గొన్నారు,



## 24 నుండి కొండగట్టులో పవిత్రోత్సవాలు

**మల్యాల, ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈ నెల 24 నుండి పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు,ఈ సందర్భంగా, బుధవారం సాయంత్రం ఆలయం లో విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, యాగశాల శుద్ధి, అంకు రార్పణ కార్యక్రమాలతో పవిత్రోత్సవాలకు అంగుళార్పణ జరుగుతుందని, ఈ నెల 24, 25, 26 తేదీల్లో మూడు రోజులపాటు యాగశాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు , మూలమంత్రాలతో పవిత్రలకు పవిత్రీకరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్త నున్నట్లు అధికారులు తెలిపారు,శనివారం మహా పూర్ణాహుతి నిర్వహించిన అనంతరం స్వామివారికి, అర్చకులకు, ఆలయ సిబ్బందికి, భక్తులకు పవిత్ర ప్రదానం అనంతరం మహదాశీర్వచనం కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నారు.

## పోషక పదార్థాల తయారీపై అవగాహన

**మల్యాల, ప్రభాతవార్త:** మండలం లోని ముత్యం పేట అంగన్వాడి 3 వ కేంద్రంలో మంగళవారం పోషణ మాసం కార్య క్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా కేంద్రం పరిధిలోని చిన్నారులు, గర్భిణీ, తల్లులకు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంపై అంగన్వాడి టీచర్ శోభా రాణి అవగాహన కల్పించారు, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం చెందుతారన్నారు, పిల్లల ఎదుగుదల పట్ల తల్లులు శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా సూచించారు,



## చొప్పదండిలో కురిసిన భారీ వర్షం

**చొప్పదండి,ప్రభాతవార్త:** చొప్పదండిలో బుధవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో అరగంటకు పైగా భారీ వర్షం కురిసింది. దాదాపు అరగంటకు పైగా నుంచి భారీ వర్షం కురవడంతో మురికి కాలువలు నిండి భారీ వరద ప్రవాహం రోడ్లపై చేరింది. కుడి చెరువు సమీపంలో 30 ఇయర్స్ క్రితం నిర్మించిన పాత డ్రైనేజీలు చిన్నగా ఉన్నాయి. అవి కూడా శిధిలవస్థకు చేరాయి. డ్రైనేజి సరిగా లేక చిన్నపాటి వర్షం వచ్చిన కూడా వరద నీరు రోడ్లపై చేరి లోతట్టులో ఉన్న ఇండ్లలో కి వరద చేరుతుంది. వర్షకాలం ప్రారంభంలోనే డ్రైనేజీలు సరి చేసి వరద నీళ్లు రాకుండా చూడాలని పాలకులకు విన్నవించినా ఇప్పటికి పరిష్కారం కాలేదు. బుధవారం అకస్మాత్తుగా వచ్చిన భారీ వర్షానికి వరద ప్రవాహం నీళ్లు మురుగు కాలువలోకి వెళ్లే పరిస్థితి లేక రోడ్లపై నుంచి ఇండ్లలోకి చేరడంతో వస్తువులు తడిచి అండు పేరుకుపోయింది. ఇకనైనా మున్సిపల్ పాలకులు, అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని బాధిత కుటుంబాల వారు కోరుతున్నారు. ఇందులోకి వరద నీరు చేరాయని బాధితులు కుడి చెరువు సమీపంలోని కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వగా వారు మునిసిపల్ సిబ్బందితో వరద నీరు పోయేలాగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. త్వరలోనే కొత్త డ్రైనేజీలు నిర్మించి శాశ్వత పరిష్కారం చేపడతామని హామీ ఇచ్చారు.



## పిడుగు పడి మాజీ ఎంపీటీసీ భర్త మృతి

**చొప్పదండి,ప్రభాతవార్త:** చొప్పదండి మండలం చాక్కుంట నుండి వెదురుగట్ట గ్రామాల మధ్యగల పొలాల వద్ద చకుంట మాజీ ఎంపిటిసి గోపు మంగమ్మ భర్త గోపు నరేందర్ రెడ్డి(60) సంవత్సరాలు రైతు ఇతను మంగళవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో చాకుంటా నుండి వెదురుగట్ట వెళ్ళు రోడ్డులో గల తన పొలం వద్ద ఉండగా పిడుగు పడి చనిపోయినాడు, అతను ఇంటికి రాలేదని కొద్ది సేపటి క్రితం పొలం వద్దకు వెళ్లి చూడగా పిడుగుపాటుకు గురై చనిపోయినట్లు గ్రామస్థులు తెలిపారు.



చొప్పదండి వార్త



## సాయిబాబా ఆలయంలో
# 108 నైవేద్యాలతో దీపారాధన

**పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్**

**చొప్పదండి,ప్రభాతవార్త:** సాయిబాబా మందిరంలో మంగళవారం విఘ్నేశ్వరాస్వామి నవరాత్రోత్సవాల సందర్భంగా 108 రకాల నైవేద్యాలు, ధీపారాధన కార్యక్రమాలు ఆలయట్రస్టు కమిటి ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాల్ చైర్మేన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్మేన్ ఫెరుమండ్ల మానసగంగన్న, 4వ వార్డు కౌన్సిలర్ కనుమల రాజశేఖర్, హజరైనారు ఆలయ చైర్మేన్ గుర్రం హన్మంతరెడ్డి కార్యనిర్వహాకులు దండె లింగన్న, కమిటి సభ్యులు కటకం మహేష్, కొల్లూరి ఆనందం అతిథులను స్వాగతం పలికారు. కార్యక్రమం అనంత రం చైర్మేన్, వైస్ చైర్మేన్ కౌన్సిలర్ లను ఆలయ కమిటి ఘనంగా సన్మా నించింది. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటి సభ్యులు దూస రాము, తొడుపునూరి లక్ష్మయ్య, గుర్రం మల్లారెడ్డి, చంద్రారెడ్డి, సింగారెడ్డి సుధాకర్ రెడ్డి, పిట్టల లచ్చన్న, బ్రాహ్మణపెల్లి నాగరాజు, ట్రస్టు సభ్యులు సూర ఆనందం, నలుమాచు కాశీనాథం, తిక్క శివశంకర్, కొత్తపెల్లి శ్రీనివాస్, మహిళా సేవా సమితి సభ్యులు దండె లావణ్య, కటకం రమాదేవి, దూస లావణ్య, జమున, పిట్టల పద్మావతి, దూస అరుణ, తాటికొండ స్వప్న, కొత్తపెల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద ఘనంగా రుద్రాభిషేకాలు

**మల్యాల, ప్రభాతవార్త:** మల్యాల మండల కేంద్రంలో వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో ఘనంగా వినాయకులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహిస్తున్నా రు, స్థానిక హనుమాన్ వీధిలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణేష్ విగ్రహం ముందు ప్రత్యేకించి ఏర్పాటుచేసిన శివుని లింగం వద్ద రుద్రాభిషేకాన్ని ఘనంగా నిర్వహిం చారు, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు కలలు వచ్చి అభిషేకాలను నిర్వహించారు,



## నవరాత్రి ఉత్సవాల్లో గోమాత పూజ

**గ్రీన్ మార్కెట్లో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు**

**చొప్పదండి,ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణ ణంలో గ్రీన్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన 37 వ వార్షికోత్సవ విగ్నేశ్వర మండపంలో మంగళవారం గోమాత పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల ప్రసాదాలలో భాగంగా పలు తీపి బండారాలను చేసుకుని వచ్చి విఘ్నేశ్వరునికి సమర్పించి మహిళలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. విఘ్నేశ్వరుని మండపం వద్ద గోమాత పూజలు నిర్వహించడం పలువురిని ఆలరించింది. ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# మూడపల్లి లో ఏఎంసీ సమావేశం పాల్గొన్న సర్పంచి మల్లేశ్వరి

చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి మానిటరింగ్ కమిటీ (ఏఎంసి) సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రతి మంగళవారం ఏఎంసి సమావేశాన్ని నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిలుక మల్లేశ్వరి అంజిబాబు హాజరయ్యారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అందిస్తున్న పౌష్టికాహారం పంపిణీ ఇతరత్రా సదుపాయాలపై ఈ సమావేశంలో చర్చించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న ఆరోగ్య లక్షి మ్ పథకంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ



కార్యదర్శి సంధ్య. అంగన్వాడీ ఉపాధ్యాయులు రాధిక. పద్మ. ఆశా కార్యకర్తలు. పిల్లల తల్లులు పాల్గొన్నారు, అలాగే మిగతా గ్రామాల్లో కూడా

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయండి

**సింగిల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్**

ఈనెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని చందుర్తి సింగిల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి బహిరంగ సభ విజయవంతం కోసం ఏర్పాటుచేసిన పార్టీ సన్నాక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల గడ్డపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలపెట్టిన బహిరంగ సభకు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు. ప్రజాప్రతినిధులు. కార్యకర్తలు. మహిళలు. అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ కుటుంబం రాష్ట్రంలో వేలాది ఎకరాలను దోచుకుందని భూబండారాన్ని బయట పెట్టేందుకు ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు. సిరిసిల్ల ప్రాంతంలో నేత కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక కృషి చేసిన ఘనత ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,

# పోషణపై పల్లెలో చైతన్యం

**నాగయ్యపల్లిలో పోషణ మాసం కార్యక్రమం**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లి గ్రామంలో పోషణ మాసం మరియు "మంగళవారం 10 నిముషాలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు అందిస్తున్న వివిధ సేవలపై అవగాహన కల్పించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, పిల్లల ఎదుగుదల పర్యవేక్షణ తదితర సేవల గురించి వివరించారు. అలాగే పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించడం, అలాంటి పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమతుల్య ఆహారం అందించడం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో



ముఖ్యమని, తల్లిదండ్రులు పిల్లల ఆహారం మరియు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించిన వెంటనే సంబంధిత ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) శ్రీనివాస్, పర్యవేక్షకురాలు (సూపర్‌వైజర్) సరిత, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సహాయక నర్సు మంత్రసాని (ఏఎన్ఎం), ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీందర్

నాయక్‌బోయిన్ పల్లి ప్రభాత వార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీందర్ నాయక్ కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య ఆరోగ్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, ల్యాబొరేటరీ మరియు ఔట్ పేషెంట్ (వీశి) విభాగాలను సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. ఫార్మసీలో అవసరమైన మందుల లభ్యత, మందుల నిల్వలు, వాటి నిర్వహణను పరిశీలించారు. ప్రజలకు అవసరమైన ముఖ్యమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు.ల్యాబొరేటరీని పరిశీలించి రోగులకు అందిస్తున్న వివిధ పరీక్షలు, పరీక్షలకు అవసరమైన సామగ్రి లభ్యత మరియు రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. రోగులకు అవసరమైన పరీక్షలను సకాలంలో నిర్వహించి, పరీక్షల ఫలితాల ఆధారంగా అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.అదేవిధంగా ఓపీ రికార్డులు, వివిధ రిజిస్టర్లను పరిశీలించి, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల వివరాలు, వారికి అందిస్తున్న వైద్య సేవలు, రికార్డుల నిర్వహణపై ఆరా తీశారు. అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బందితో డాక్టర్ రవీందర్ నాయక్ నేరుగా మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు, గర్భిణీలు మరియు చిన్నారులకు అందిస్తున్న సేవలు, సీజనల్ వ్యాధుల నివారణకు చేపడుతున్న చర్యలు తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సేవలను చేరవేయడంలో ఆశా కార్యకర్తల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి కుటుంబంతో నిరంతరం సంబంధం కలిగి ఉంటూ అవసరమైన ఆరోగ్య సేవలు సకాలంలో అందేలా



చూడాలని సూచించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా మరియు ఇతర సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. జ్వర కేసులపై నిరంతర నిఘా ఉంచాలని, జ్వర లక్షణాలతో బాధపడుతున్న వారిని వెంటనే గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించి సకాలంలో చికిత్స అందించాలని సూచించారు.దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ఇళ్లు మరియు పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించి నిర్మూలించడం వంటి చర్యలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సమయానుకూలమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలో మందులు, పరీక్షలకు అవసరమైన సామగ్రి అందుబాటులో ఉండేలా నిరంతరం పర్యవేక్షి ంచాలని డాక్టర్ రవీందర్ నాయక్ సూచించారు.ఈ సందర్శనలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఏంజెలిన్ ఆల్ఫ్రెడ్, జిల్లా వైద్య అధికారులు డాక్టర్ రాంరెడ్డి, డాక్టర్ నాగేంద్రబాబు, కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రేణు ప్రియాంక, జిల్లా డేటా మేనేజర్ కార్తీక్, ఆశా కార్యకర్తలు మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది

వేములవాడ వార్త

## విలాసాగర్ లో పోషణ్ అభియాన్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరైన అధికారులు మాట్లాడుతూ కోసం అభియాన్ కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మొహినోద్దిన్ మండల అభివృద్ధి అధికారి శ్రీధర్ గౌడ్ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఉపసర్పంచ్ పొత్తూరి శైలజ రాజు పంచాయతీ కార్యదర్శి శేఖర్ దయ్యాల కొమురయ్య తదితరులు ఉన్నారు.

## అనుమతి లేకుండా వెలుస్తున్న అక్రమ వెంచర్లు



**అక్రమ వెంచర్ల పై ఉక్కు పాదం మోపాలి**

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలంలోని విలాసాగర్ గ్రామం ఇలాంటి అనుమతులు లేకుండా అదే గ్రామానికి చెందిన కొందరు అక్రమ వెంచర్లు వేసి విక్రయిస్తున్నారని పలువురు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయలకు అమ్ముకుంటూ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి పొందకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు పేర్కొన్నారు. తక్షణమే ఇలాంటి అనుమతులు లేని వెంచర్లపై ఉక్కు పాదం మోపాలని కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రశాంతంగా వినాయక నిమజ్జనం నిర్వహించాలి

**చందుర్తి ఎస్సై రమేష్**




చందుర్తి ప్రభాత వార్త

వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం నిర్వహించే వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాన్ని చందుర్తి మండలంలో ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్సై జిల్లెల్ల రమేష్ అన్నారు. బుధవారం సాయంత్రం ఐదు గంటలకు నిమజ్జన కార్యక్రమం ప్రారంభించి రాత్రి పన్నెండు గంటలలోపు పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. వినాయక నిమజ్జన ఊరేగింపులో డిజె సౌండ్ లకు అనుమతి లేదన్నారు. డిజె సౌండ్ లతో అనారోగ్యానికి గురి కావడంతో పాటు అధిక సౌండ్ తో ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎలాంటి అల్లర్లకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# జోనల్ స్థాయి క్రీడల్లో ప్రగతి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

### జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను

### అభినందించిన కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి

రామగిరి ప్రభాతవార్త

నేషనల్ స్కూల్ గేమ్స్ 2026-27లో భాగంగా నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో స్థానిక ప్రగతి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.అండర్-14 విభాగంలో ఓ. అనీష్ కబడ్డీ, రన్నింగ్ విభాగాల్లో, పి. దీక్షి త్ కబడ్డీ విభాగంలో, సిహెచ్. రాజకుమార్, ఎస్. మనుశ్రీ కోకో విభాగంలో ప్రతిభ చూపారు. అదేవిధంగా అండర్-17 విభాగంలో ఫణి తేజ షాట్‌పుట్‌లో, బి. కౌశిక్ కబడ్డీ విభాగంలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి అభినందించి మేమెంటోలను అందజేశారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరచడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. క్రీడలు విద్యార్థుల్లో




క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ కొప్పుల గోవర్ధన్ రావు, పిఈటి భాగ్యలక్షి మ్మ, పాఠశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్వార్టర్ల లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### డ్రైనేజీ, శానిటేషన్ సమస్యలు పరిష్కరించి చిల్డ్రన్ పార్కులు ఏర్పాటు చేయాలి

### సర్పంచ్ చిందం మహేష్

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సింగరేణి క్వార్టర్లలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ మంగళవారం ఆర్ జి త్రీ జిఎం సుంకర మధుసూదన్ కు వినతి పత్రం అందజేశారు.జోన్1, జోన్2, టీ 2, శ్రీలంక క్వార్టర్లలో దెబ్బతిన్న డ్రైనేజీ, శానిటేషన్ లైన్ల కారణంగా మురుగునీరు ఇళ్లలోకి చేరుతోందని దెబ్బతిన్న వాటి స్థానంలో కొత్త లైన్లు ఏర్పాటు చేయాలని, సమస్యను తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ,అలాగే కార్మికుల పిల్లల ఆహ్లాదం కోసం జోన్1, జోన్2 క్వార్టర్లలోని ఖాళీ స్థలాలను గుర్తించి చిల్డ్రన్ పార్కులు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో



కోరారు. ఈ సందర్భంగా జీఎం సుంకర మధుసూదన్ సమస్యలపై మాట్లాడి, క్వార్టర్లలో నెలకొన్న సమస్యలను పరిశీలించి త్వరలోనే అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు

# మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఉచిత నైపుణ్య శిక్షణలు దోహదం

### సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్,

### జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్లపల్లి కుమార్ట్‌స్వామి

మచ్చుపేటలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం

ముత్తారం, ప్రభాతవార్త:

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఉచిత నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మ ణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్లపల్లి కుమార్ స్వామి అన్నారు. మంగళవారం ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మ ణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్లపల్లి కుమార్ స్వామి ముఖ్య అతిథులుగా హాజరై, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను




సద్వినియోగం చేసుకుని సొంతంగా ఉపాధి అవకాశాలు కల్పించుకుని ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బంధారపు సాగర్, కళావేనా దేవారాజ్, పంచాయతీ కార్యదర్శి దిలీప్, ఏపీఎం స్వరూప రాణి, శిక్షణ ట్రైనర్ ఆకుల ప్రవంతి, ఎం ఎస్ ఎం ఈ కౌన్సిలర్ రజిత, ఐకేపీ సీసీ ఎల్లమ్మ, సీఏ కోమలత, కార్యకర్తలు, శిక్షణ పొందిన మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకొని

### ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తికి కృషి చేయాలి

### సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి

రామగిరి ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకొని ఆరోగ్యకరమైన పంటలు ఉత్పత్తికి కృషి చేయాలని కల్వచర్ల గ్రామ సర్పంచ్ రెండ్ల శారద కుమారస్వామి అన్నారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని మారుతినగర్ లో మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలు, సహజ పద్ధతుల్లో పంటల సాగు, నేల సారాన్ని పరిరక్షి ంచే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు.రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి ఆధారిత వ్యవసాయ పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. పంటల సాగులో సహజ ఎరువులు, జీవ ఆధారిత ద్రావణాలు, సేంద్రియ పదార్థాలను వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం



మెరుగుపటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని, రైతులు తక్కువ ఖర్చుతో స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా గ్రామస్థాయిలో మరింత అవగాహన కల్పిస్తామని సర్పంచ్ శారద పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ వై. సునీల్ , వ్యవసావిస్తరణ జి.అరవింద్ ,కార్యదర్శి ప్రదీప్,సైంధ్ల సత్యనారాయణ,గోనె రాము రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త



## పీఆర్టీయూ మంథని మండల అధ్యక్షుడిగా గాదర్ల కొమురయ్య





మంథని ప్రభాతవార్త:

పీఆర్టీయూ యూనియన్ మంథని మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల అధ్యక్షుడిగా గాదర్ల కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎగ్గడి సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సాయంత్రం మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎన్నికల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎండి గియాస్ ఉద్దీన్, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా పల్లెర్ల సురేష్, మహిళా అధ్యక్షురాలిగా సుద్దాల శ్రీలత, మహిళా ఉపాధ్యక్షురాలిగా కె. లావణ్య, కార్యదర్శులుగా ఏ. శ్రీనివాస్, ఏపీ రాజు, మహిళా కార్యదర్శులుగా బద్దం వినీత, ఎం విజయలను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా ముంజాల హరికృష్ణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గౌతమేశ్వర ఆలయ చైర్మన్ గుండా రాజు కు ఘన సన్మానం

రామగిరి ప్రభాతవార్త



మంథని పట్టణానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ గుండా రాజుని గౌతమేశ్వరదేవాలయం చైర్మన్ గా నియమించిన సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గాండ్ల మోహన్ పెద్దపెల్లి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిల్లి చంద్రశేఖర్ మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ వర్గానికి చెందిన రాజుని ఆలయ చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమలు మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు కు మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్లా శ్రీను బాబు కు వారు కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు మంథని నియోజకవర్గం ముదిరాజ్ సంఘం ఇంచార్జ్ అన్న వేని సదయ్య ఉన్నారు.

## గణపతి నిమజ్జన దారి కోసం ప్రత్యేక ఏర్పాటు పనులను పరిశీలించిన



### మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

**మంథని ప్రభాతవార్త**గణపతి నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంథని గోదావరి పరిసరాల్లో మున్సి పల్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పర్యవేక్షి ంచారు. ఈసందర్భంగా గోదావరి తీరంలో గణపతి నిమజ్జన దారి కోసం స్టోన్ డస్ట్ పోయించి, గోదావరి పరిసరాలను రహదారి కోసం శుభ్రపరిచారు.ఈ సందర్భంగా చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ గణపతి నిమజ్జనం కోసం గోదావరి నదికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.వీధి దీపాలు, ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీరు, వైద్య సహాయం తదితర సదుపాయాలను అందుబాటులో ఉంచడంతో పాటు, గణపతి నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షి తంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కమిషనర్ మనోహర్ తో పాటు పలువురు

## పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన ఎదుగుదల

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

రాజారంపల్లి అంగన్‌వాడీ2 కేంద్రంలో మంగళవారం పోషణ్ మాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు.సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. పాలు, గుడ్లు, బాలామృతం తదితర పోషకాహారాన్ని క్రమం తప్పకుండా అందించేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమని



తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్, అంగన్‌వాడీ టీచర్లు భాగ్య, లక్ష్మి , ఏఎన్ఎం వెంకటలక్ష్మి , ఆశా కార్యకర్త మంజుల, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల్లో మాజీ మంత్రి ఈశ్వర్ ప్రత్యేక పూజల

**పెగడపల్లి, ప్రభాతవార్త**

:మండల కేంద్రంలో కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం పలు వినాయక మండపాలను సందర్శించారు. మండపాలకు వెళ్లి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు కొప్పుల ఈశ్వర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు గోలి సురేందర్ రెడ్డి,



ఇరుగురాల ఆనందం,మాదారపు కర్ణాకర్ రావు, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, తీర్మాని నరసింహారెడ్డి, నగవత్ తిరుపతి నాయక్, ఉప్పులంచ లక్ష్మ ణ్, కుంటాల శ్రీనివాస్, బొమ్మెన స్వామి, గంగాధర్, తోడేటి లోకేష్ యాదవ్, భోగ లక్ష్మి నారాయణ, గంగవ్వ ఉత్సవ కమిటీ సభ్యులు, , భక్తులు

## జాతీయ పోషకాహార వారోత్సవ కార్యక్రమం



**బుగ్గారం ప్రభాతవార్త**

జాతీయ పోషకాహార వారోత్సవం సందర్భంగా శేకల్ల గ్రామంలోని అంగన్‌వాడీ 2 కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, మహిళలకు సమతుల్య ఆహారం, పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పులు, చిరుధాన్యాలు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ పర్స రమేష్, ఉప సర్పంచ్ నర్ల బుచ్చయ్య, వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి సల్లా రజిత, సహాన్య, ఆశా కార్యకర్త పుష్ప, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలి

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



ఎస్టీ కార్పొరేషన్ నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం డిమాండ్ చేసింది. పెగడపల్లి మండల కేంద్రంలో జిల్లా యువజన అధ్యక్షుడు నగావత్ జీవన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జీవన్ నాయక్ మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగా ఎస్టీ కార్పొరేషన్ నిధులు విడుదల కాకపోవడంతో బంజారా గిరిజన వర్గానికి నష్టం జరుగుతోందని అన్నారు. ఎస్సీ వర్గానికి సబ్సిడీ నిధులు విడుదల చేసిన విధంగానే ఎస్టీలకు కూడా నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే అన్ని గిరిజన సంఘాలతో కలిసి జిల్లా కేంద్రాల్లో మహాధర్నా, రోడ్డు బంద్ వంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.బంజారా వర్గానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. తక్షణమే ఎస్టీ కార్పొరేషన్ సబ్సిడీ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## వినాయక నిమజ్జన వేడుకల్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలి.

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.**



**ధర్మపురి, ప్రభాతవార్త:**

వినాయక నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు.ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని రాయపట్నం గోదావరి నది తీరాల్లో నిమజ్జనం కోసం చేపడుతున్న ఏర్పాట్లను మంగళవారం ఎస్పీ అశోక్‌కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో విగ్రహాలను శోభాయాత్రగా తరలించే విషయంలో అధికారులకు సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు.నిమజ్జన ప్రాంతాల్లో వేదికలు, విద్యుత్ దీపాలు, వైద్య సేవలు ఏర్పాటు చేయడంతో పాటు అగ్నిమాపక, మత్స్యశాఖ సిబ్బందిని, గజ ఈతగాళ్లను అవసరమైన మేరకు సిద్ధంగా ఉంచాలని అధికారూలను ఆదేశించారు.కలెక్ట్ వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి , డీఎస్పీ పురుషోత్తంరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గణనాథులను దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**గొల్లపల్లి, ప్రభాతవార్త**

:మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం గొల్లపల్లి మండల కేంద్రంలో పర్యటించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించి, కొలువుదీరిన విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులకు, స్థానిక ప్రజలకు వినాయక నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ లంబోదరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



**వినాయక మండపాన్ని దర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**గొల్లపల్లి, ప్రభాతవార్త:**

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గొల్లపల్లి మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతరం ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు ఐతరవేణి మల్లయ్య ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కోమల్ల జలంధర్, ఐతరవేణి ఆశయ, కోమల్ల చంద్రయ్య, కోమల్ల గంగాధర్, బోండ్ల నవీన్, కోమల్ల రాజయ్య, బసవేణి శంకరయ్య, బోయపోతు భూమయ్య, ముదిరాజ్ మహిళలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల వద్దే ప్రమాదకర డ్రైనేజీ

**పొంచి ఉన్న ప్రమాదం.. పట్టించుకోని అధికారులు**



**గొల్లపల్లి, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, రామాలయానికి వెళ్లే దారి సమీపంలో ఉన్న డ్రైనేజీ పై కప్పు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారి పక్కన నిర్మించిన మురుగు కాలువపై స్లాబ్ ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, ప్రజాప్రతినిధులు,భక్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రధాన మార్గం పక్కనే ఈ డ్రైనేజీ ఉండటం ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. అయితే డ్రైనేజీపై కప్పు లేకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే కొన్ని సందర్భాల్లో వాహనాలు డ్రైనేజీలో పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు అంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో డ్రైనేజీ కనిపించకపోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ కార్యాలయాలు, రామాలయానికి వెళ్లే మార్గం సమీపంలోనే ఇలాంటి ప్రమాదకర పరిస్థితి నెలకొన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీపై వెంటనే స్లాబ్ ఏర్పాటు చేసి, ప్రమాదాలను నివారించాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**ధర్మపురి, ప్రభాతవార్త:** పర్యావరణాన్ని పరిరక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి వై. జానకి అన్నారు. ప్లాస్టిక్ నివారణ ఉద్యమ నేత, సీనియర్ న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వై. జానకి చేతుల మీదుగా జ్యూట్ సంచులను పంపిణీ చేశారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, భవిష్యత్ తరాలు ఆరోగ్య ఉండేలా ప్రకృతిని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండేల రమేష్, ఉపాధ్యక్షుడు మామిడాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్, అసిస్టెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జాజాల రమేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

### పెద్దపల్లిలో దసరా నాటికి

# ఆర్టీసీ బస్సు డిపో ప్రారంభం

**వేగంగా కొనసాగుతున్న నిర్మాణ పనులు**

**నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి**

**విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లిలో దసరా నాటికి ఆర్టీసీ బస్సు డిపో ప్రారంభం కానుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 8 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఆర్టీసీ డిపో పనులను మంగళవారం రోజున ఆర్టీసీ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ముందుగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్ విజయరమణ రావు మంగళవారం రోజున పలు వినాయక మండపాలను సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ, పెద్దపల్లి చిరకాల స్వప్నం అయినటువంటి పెద్దపల్లి బస్సు డిపోను 8 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం చేత మంజూరు చేయించుకోవడం



జరిగిందని, ఆ బస్సు డిపో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. డిపో నిర్మాణ పనులు పూర్తి నాణ్యత ప్రమాణాలతో జరుగుతున్నాయని, దసరా నాటికి దేవి నవరాత్రుల్లో బస్సు డిపో ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. డిపోలో మిగిలి ఉన్న పనులు త్వరగా నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కౌన్సిలర్లు మొల్ మూరి కమల్, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల నరేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ భూతగడ్డ సంపత్, ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యంతరాల తర్వాతే భూసేకరణపై నిర్ణయం

**ప్రభుత్వ భూమి రికార్డుల పరిశీలన అనంతరం తుది నిర్ణయం**

**ఉప్పట్ల-కేసారం, రాజాపూర్‌లో కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన**

**రామగిరి, ప్రభాతవార్త:** రైతుల అభ్యంతరాలు, అభిప్రాయాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సింగరేణి భూసేకరణపై తుది నిర్ణయం తీసుకుంటామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. భూసేకరణకు సంబంధించి రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని తెలుసుకుని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. మంగళవారం రామగిరి మండలంలో ఆయన పర్యటించి వివిధ భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**ప్రభుత్వ భూమిపై సమగ్ర పరిశీలన**

రామగిరి మండలంలోని ఉప్పట్ల-కేసారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 35లో ఉన్న ప్రభుత్వ భూమిని కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. భూమి విస్తీర్ణం, ప్రస్తుత పరిస్థితులు, వినియోగం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వే నంబర్ 35లోని ప్రభుత్వ భూమికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. భూమికి సంబంధించిన హక్కులు, రికార్డుల వివరాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను, రికార్డుల్లోని వివరాలను సరిపోల్చిన తర్వాతే నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు.

**రైతుల అభిప్రాయాలకే ప్రాధాన్యం**

రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీరాములుతో కలిసి భూ నిర్వాసితుల



తో కలెక్టర్ సమావేశమయ్యారు. భూసేకరణకు సంబంధించి రైతులు, భూ నిర్వాసితుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు, అభ్యంతరాలు, అభిప్రాయాలను స్వయంగా విన్నారు.సింగరేణి సంస్థ భూసేకరణకు సంబంధించి ప్రాజెక్టు నివేదికను అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. అయితే ప్రాజెక్టు అమలు ప్రక్రియలో భాగంగా రైతుల అభ్యంతరాలు, అభిప్రాయాలను పూర్తిగా తెలుసుకున్న తర్వాతే భూసేకరణపై తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

**అధికారులతో సమీక్ష**

భూ సమస్యలు, భూసేకరణకు సంబంధించిన అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులు, భూముల ప్రస్తుత పరిస్థితులు, భూ నిర్వాసితుల సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సమస్యలకు నిబంధనల మేరకు పరిష్కారం చూపాలని సూచించారు.ఈ పర్యటనలో మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్, డీసీపీ రామ్‌రెడ్డి, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, ఆర్జీ3 జీఎం సుంకర మధుసూదన్, తహసీల్దార్ పర్నంది సుమన్, సీఐ బుద్దె స్వామి, ఎస్సై తాడవేన శ్రీనివాస్, సింగరేణి అధికారులు కోలా శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ ఐలయ్య, రాజాపూర్ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి-కొమురయ్య, చందనాపూర్ సర్పంచ్ కొండ మంజుల-శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు కే.మహేష్, రవిశంకర్, జీపీఓ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# పరుగులో మెరుపు.. స్నేహిత్ దూకుడు

**200 మీటర్లలో బంగారు పతకం**

**అండర్-18లో అగ్రస్థానం రాష్ట్రస్థాయి బరిలోకి యువ అథ్లెట్**

**వరంగల్‌లో 26, 27న పోటీలు**

**గోదావరిఖని,ప్రభాత వార్త:** ట్రాక్‌పై వేగం చూపించిన పి. స్నేహిత్ యాదవ్ అథ్లెటిక్స్‌లో సత్తా చాటాడు. ఎన్‌టీపీసీలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో అండర్-18 విభాగంలో 200 మీటర్ల పరుగులో ప్రత్యర్థులను వెనక్కినెట్టి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. దీంతో స్వర్ణ పతకం సొంతం చేసుకున్నాడు.ఈ విజయంతో స్నేహిత్ యాదవ్‌కు మరో అవకాశం దక్కింది. ఈ నెల 26, 27 తేదీల్లో వరంగల్‌లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లా స్థాయి పోటీల్లో చూపిన వేగం, పట్టుదలతో రాష్ట్రస్థాయి వేదికపై కూడా ప్రతిభ చాటేందుకు సిద్ధమవుతున్నాడు.200 మీటర్ల పరుగులో మొదటి స్థానంలో నిలవడంతో స్నేహిత్ యాదవ్ ప్రతిభకు గుర్తింపు లభించింది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ మెరుగైన ప్రదర్శన చేసి పతకం సాధించాలనే లక్ష్యంతో స్నేహిత్ సాధన కొనసాగిస్తున్నాడు.



# వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త. :** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు . ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి, డైయింగ్ యూనిట్లు, పవర్ లూమ్ ల ఆధునీకరణ, తదితర అంశాలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం సంబంధిత అధికారులు, వస్త్ర, పాలిస్టర్, చేనేత సంఘాల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి, సిరిసిల్లలో చిన్న తరహా డైయింగ్ యూనిట్ల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పన, తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి ప్రతినిధులు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి తదితర అంశాలపై ప్రతిపాదనలకు సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏడీ హ్యాండ్లూమ్స్, టెక్స్ టైల్స్ సంతోష్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీ వై. మహేశ్వర్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ భిక్షపతి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక వస్త్ర, పాలిస్టర్, చేనేత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మినీ జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది.ఈ ఇంటర్వ్యూలకు జిల్లా నలుమూలల నుండి 70 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరుకాగా,వారిలో 28 మంది వివిధ ప్రైవేట్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి బి.సత్యమ్మ మాట్లాడారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి అభ్యర్థులు ఏ విధంగా సిద్ధమవ్వాలి, ఇంటర్వ్యూలలో విజయం సాధించేందుకు అనుసరించాల్సిన మెళకువలపై అభ్యర్థులకు మార్గదర్శనం చేశారు.ఎంపికైన అభ్యర్థులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.






# మెట్‌పల్లిలో పకడ్బందీగా నిమజ్జన ఏర్పాట్లు

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :**

మెట్‌పల్లిలో వినాయక నిమజ్జన వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టి, శాంతియుత వాతావరణంలో శోభాయాత్రలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అధికారులను కోరారు. మంగళవారం మెట్‌పల్లి పట్టణంలోని వట్టి వాగు వద్ద నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఎస్ఐ కిరణ్‌తో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. వినాయక మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించి, నిమజ్జన విగ్రహాలను క్రమబద్ధంగా శోభాయాత్రగా తరలించాలని సూచించారు. నిర్వాహకులు, భక్తులు పోలీసు, మున్సిపల్, రెవెన్యూ తదితర శాఖల అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.నిమజ్జన ప్రాంతంలో అవసరమైన స్టేజ్, విద్యుత్ దీపాల ఏర్పాటు, వైద్య సేవలు, అగ్నిమాపక సిబ్బంది, మత్స్యశాఖ సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. భారీ క్రేన్లు, చిన్న క్రేన్లు, గజ ఈతగాళ్లను అవసరమైన మేరకు సిద్ధంగా ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో అదనపు ఏర్పాట్లు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నిమజ్జన ప్రాంతంలో పారిశుధ్య పనులు చేపట్టి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. పట్టణ ప్రజలతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, చిన్నారులు నిమజ్జన వేడుకలకు తరలివచ్చే

### శాంతియుతంగా శోభాయాత్రలు నిర్వహించాలి

### భక్తులు, నిర్వాహకులు అధికారులకు సహకరించాలి

### కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు

అవకాశం ఉన్నందున అధికారులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కృష్ణారావు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రూపొందించి నిమజ్జన వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ కిరణ్, వైస్‌చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు నరేష్, ప్రవీణ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసోద్దీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేందర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, నాయకులు షేక్ మహమ్మద్ పాల్గొన్నారు.



# ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలి

## బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు న్యాయవాది కట్టెకోల లక్ష్మణ్



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రయత్నం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు న్యాయవాది కట్టెకోల లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ప్రజలకు అనేకమైన హామీలను ఇచ్చినది కానీ వాటిని నెరవేర్చడంలో తీవ్రంగా విఫలమైందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు బకాయిలు రాక, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందుల్లో ఉన్నారని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆయన వెంట పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి.ప్రభాత వార్త కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహం వద్ద బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో ఐక్యత,సేవాభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. ఉత్సవాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని కోరారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, గ్రామ అధ్యక్షులు రాసరత్నకర్ రెడ్డి, నాయకులు శివతేజరావు వార్డు సభ్యులు ముదారి శ్రీనివాస్, బత్తుల దీపక్,, వెంకటేష్, వినయ్, రాకేష్, గణేష్, ప్రవీణ్, యాస శ్రీనివాస్, పని సత్తయ్య, ఇండ్ల అంజయ్య, నేరెళ్ల సత్తయ్య.యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం నిధులు విడుదల చేయాలి

## నిరుపేద యువకులకు ప్రోత్సాహం అందేలా ప్రభుత్వం ప్రయత్నం చేయాలి

## బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్



బోయిన్ పల్లి ప్రభాత వార్త

రాజీవ్ యువ వికాసం నిధులను రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన విడుదల చేసి యువతను పారిశ్రామికంగా ఉపాధి పరంగా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యువత రాజీవ్ యువ వికాసం నిధుల కోసం ఎదురుచూస్తున్నారని నిరుపేద యువతను ఆర్థికంగా ఎంతో ముందుకు తీసుకువెళ్లేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని తక్షణమే ప్రభుత్వం నిధులు విడుదల చేసి యువతను ఆదు కోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు బిసి రాజ్యాధికార సమితి నాయకులు పాల్గొన్నారు.

# సనుగుల గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం అవగాహన కల్పించిన

## ఐసిడిఎస్ సూపర్వైజర్

## పాల్గొన్న ఎంపీడీవో



చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలోపోషణ మాసం కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి ద్వారా అందిస్తున్న సేవలపై ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అవగాహన కల్పించారు.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాలను చిన్నారులు. గర్భిణీలు. బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వైద్యాధికారి వేణుమాధవ్ పిల్లలకు. తల్లులకు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధ, మండల విద్యాధికారి వినయ్ కుమార్. మండల వైద్యాధికారి వేణుమాధవ్. సిహెచ్ఓ శశికళ . సర్పంచి బొడిగ లావణ్య అనిల్ పంచాయతీ కార్యదర్శి అనిల్. అంగన్వాడి ఉపాధ్యాయులు అయేషా. లక్ష్మీ ప్రభావతి. ఆరోగ్య సిబ్బంది పిల్లల తల్లులు

# గణనాథుడికి ప్రత్యేక పూజలు

## భక్తులకు అన్నదానం



చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన గణనాథుడికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన నాయకులు మల్యాల గంగనర్సయ్య సరిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటకం మల్లేశం.కుమ్మరి లచ్చయ్య. కుమ్మరి దయాకర్ లింగంపల్లి బాబు. బింగి జలంధర్. గసికంటి శశి. గసికంటి అనిల్. కుమ్మరి అరుణ్. కుమ్మరి రవి. మల్యాల గంగరాజు. కుమ్మరి నితీష్. లింగంపల్లి అజయ్. బింగి శివ. లింగంపల్లి ఆదర్శ్. కుమ్మరి శ్రీకాంత్ అధిక సంఖ్యలో భక్తులు

# ఎంపీడీవో కార్యాలయంలో చోరీ..

## కలకలం

## ఫ్యాను, కేబుల్ వైర్ ఎత్తుకెళ్లిన దుండగులు..

## క్లూస్ టీమ్‌తో పోలీసుల దర్యాప్తు




వేములవాడ రూరల్ ప్రభాత వావ్తేములవాడ పట్టణంలోని వేములవాడ రూరల్ మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయంలో సోమవారం రాత్రి చోరీ చోటుచేసుకోవడంతో కలకలం రేగింది. గుర్తుతెలియని వ్యక్తులు కార్యాలయంలోకి చొరబడి ఒక ఫ్యాను, కేబుల్ వైర్‌ను ఎత్తుకెళ్లినట్లు అధికారులు తెలిపారు.మంగళవారం ఉదయం విధులకు హాజరైన మహిళా సిబ్బంది కార్యాలయాన్ని శుభ్రం చేస్తుండగా చోరీ జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. చోరీకి సంబంధించిన ఆధారాలను సేకరించేందుకు క్లూస్ టీమ్‌ను రప్పిస్తున్నట్లు సమాచారం.కార్యాలయంలోకి దుండగులు ఏ మార్గంలో ప్రవేశించారు? చోరీ వెనుక ఎవరున్నారు? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలోనే చోరీ జరగడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత బ్యాగులు, షూస్ పంపిణీ



చందుర్తి, సెప్టెంబర్ 22: ప్రభాతవార్త

చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యా సామగ్రిలో భాగంగా బ్యాగులు, షూస్ పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్, నోట్‌బుక్స్, బ్యాగులు, షూస్ వంటి సదుపాయాలను కల్పిస్తోంది. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు ఉచిత బ్యాగులు, షూస్ కళాశాల ప్రిన్సిపాల్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని ఉచితంగా అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం లభించడంతో పాటు, విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి సదుపాయాలను కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రిన్సిపాల్. కళాశాల అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల

# సింగిల్ విండో చైర్మన్‌కు ఘన సన్మానం

## చైర్మన్ వకులాభరణం శ్రీనివాస్, డైరెక్టర్ బత్తిని ఎల్లాగౌడ్‌కు శుభాకాంక్షలు



వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వేములవాడ సింగిల్ విండో చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన వకులాభరణం శ్రీనివాస్, డైరెక్టర్‌గా ఎన్నికైన బత్తిని ఎల్లాగౌడ్లను వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ కోశాధికారి చిలుక ప్రభాకర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఆదిల్ పాషా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్, డైరెక్టర్‌లకు శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సింగిల్ విండో ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి పరశురాములు, సోషల్ మీడియా విభాగం బోంగం వేణు, బొడ్డు రాములు, మర్రిపల్లి ఉపసర్పంచ్ బాలకిషన్, చికోటి అజయ్, తుపాకుల మల్లేశం తదితరులు పాల్గొని నూతన చైర్మన్, డైరెక్టర్‌లకు అభినందనలు తెలిపారు

# ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జనం వేడుకలు నిర్వహించుకోవాలి

## బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్

వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం నిర్వహించే వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని యువతకు బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ నిమజ్జన కార్యక్రమం ఓ వేడుక లాగా నిర్వహించుకుని ఇటువంటి అల్లర్లకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గణేష్, వంశీ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జగణపయ్య ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

## బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జు చల్మెడ లక్ష్మీనరసింహారావు

రుద్రంగి ప్రభాత వార్త :

బొజ్జగణపయ్య ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జు చల్మెడ లక్ష్మీనరసింహారావుకోరుకున్నారు. గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీనగర్ పటేల్ యూత్, మహిళాలక్ష్మి వీధిలోని ఛత్రపతి శివాజీ గణేష్ మండలి వినాయక మండపాల వద్ద బొజ్జగణపయ్యకు మంగళవారం నిర్వహకులు, నాయకులతో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జు చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం నిర్వహకులతో కలిసి గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, వార్డు సభ్యులుచెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, బీఆర్ఎస్ నాయకులు మంచె రాజేశం, కంటె రెడ్డి, దయ్యాల కమలాకర్, బోయిని చంద్రయ్య, అల్లూరి గంగారెడ్డి, మీసాఅజయ్, గొల్లెం నర్సింగ్, కొడగంటి శ్యామ్, ఆకుల గంగాధర్, గెంటె ప్రశాంత్, దయ్యాల పెద్దులు, తిరుపతి, నగేష్, నర్సయ్య, కొండయ్యలతో పాటు వినాయమండపాల నిర్వాహకులు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు

# దివ్యాంగ చిన్నారులకు చేయూత

## . 130 మందికి ఉపకరణాల గుర్తింపు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



ప్రత్యేక అవసరాలు గల (దివ్యాంగ) చిన్నారుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా కరీంనగర్ జిల్లా సమగ్ర శిక్ష, అలింకో సంస్థలు ముందడుగు వేశాయి. దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయక ఉపకరణాలను పంపిణీ చేసేందుకు వీలుగా మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత నిర్ధారణ (అసెస్ మెంట్) శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి విశేష స్పందన లభించింది.హుజురాబాద్ డివిజన్‌లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, సైదాపూర్, కేశవపట్నం, ఇల్లంతకుంట తదితర ఆరు మండలాలకు చెందిన 18 సంవత్సరాల లోపు వయసున్న 130 మందికి పైగా చిన్నారులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. నిపుణులు ప్రతి చిన్నారి శారీరక స్థితిగతులు, వారి వైకల్య శాతాన్ని నిశితంగా పరిశీలించారు. ఎవరికి ఏ పరికరం అవసరమవుతుందో గుర్తించి, అర్హులైన వారికి వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు, వాకింగ్ ఎయిడ్స్ తదితర ఉపకరణాలను అందించేందుకు పేర్లను నమోదు చేసుకున్నారు.పిల్లల్లోని వైకల్యాన్ని చిన్న వయసులోనే గుర్తించి, వారికి అవసరమైన వైద్య, విద్యా, పునరావాస సేవలను సకాలంలో అందించడమే ఈ శిబిరాల ముఖ్య ఉద్దేశమని విద్యాశాఖ అధికారులు తెలిపారు. తగిన సహాయక పరికరాలు అందించడం ద్వారా వారు సాధారణ జీవితం గడిపేలా, వారి సమగ్ర అభివృద్ధికి ఈ శిబిరాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సమగ్ర శిక్ష ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ దాసరి శ్రీనివాస్, క్వాలిటీ కోఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి, హుజురాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు తిరుపతమ్మ, అలింకో ప్రతినిధి రంజిత్ రెడ్డి, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేటర్లు అట్ల శ్రీనివాస్ రెడ్డి, రావుల స్వాతి, ఎస్జీటీలు సదయ్య, క్రాంతి, ఐఈఆర్పీలు జ్యోతి, బొంగాని వెంకటేష్, రాజ్ కుమార్, నరేందర్ తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# గూడూరులో 121 వస్తువులతో ఘనంగా గణపతికి మహా నైవేద్యం

**కమలాపూర్: ప్రభాత వార్త.**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో గౌరీ సుతా గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా కొండపాక వాడ ఒకటవ వార్డు మహిళల ఆధ్వర్యంలో విఘ్నాలు తొలగించే వినాయకుడికి 121 రకాల వస్తువులతో మహా నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా సర్పంచ్ వనజ కళాధర్ చేతుల మీదుగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మంత్రాలు, స్తోత్రాలతో స్వామివారిని భక్తిభావంతో పూజించారు. అనంతరం తాజా పండ్లు, పువ్వులు, కూరగాయలు, ధాన్యాలు, రకరకాల స్వీట్లు, రుచికరమైన వంటకాలతో సహా 121 వస్తువులను అత్యంత శ్రద్ధగా తయారుచేసి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గణనాథుని ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. గ్రామంలో ఇలాంటి భక్తి కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.ఈ మహా నైవేద్యాన్ని తిలకించేందుకు, గణనాథుని ఆశీస్సులు పొందేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరీ సుతా గణేష్ అసోసియేషన్ సభ్యులు కొండపాక రవి, పిల్లల సంతోష్, నరహరి సునీల్ కుమార్, శ్రీరాముల రమేష్, కొండపాక శ్రీకాంత్, తడక నాగరాజు, కొండపాక నాగరాజు, చంద్రమోళి, సంజీవరెడ్డి,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు. ్డ 8

# గణనాధుని ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి...

**..మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)**

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త**

;గణనాధుని ఆశీస్సులతో జమ్మికుంట పట్టణ ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు.జమ్మికుంట పట్ట్నణలోని 23వ వార్డులో ఆయన ప్రాతిన్నిధ్య వహిస్తున్న బాల గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన మట్టి గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ కాల్నుష్య దృష్ట్యా మట్టి గణపతిని నవరాత్రి పూజల కోసం ఏర్పాటు చేసిన బాల గణేష్ ఉత్సవ కమిటీ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అందరు రాబోయే కాలంలో ఇలాంటి మట్టి గణపతినీ ఏర్పాటు చేసుకొని ఎక్కడి వారూ అక్కడే నిమర్జనం చేసుకునేల మట్టి గణపతిని ఏర్పాటు చేసుకోవాలని దాని ద్వారా కాలుష్య నివారణకు తమ వంతు ఉపకారం చేసిన వారు అవుతారని తెలియజేశారు. ఇలా ఒకరిని చూసి ఒకరు మట్టి గణపతినీ పూజించేలా అవుతారని అన్నారు. ఈ నవరాత్రుల పూజలు అందుకున్న గణనాధుని ఆశీస్సులు 23వ వార్డు ప్రజలందరిపై పట్టణ ప్రజలందరిపై ఉండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో బాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వార్డు ప్రజలు విగ్నేశ్వర స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పాత ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు..

**.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట పట్టణంలోని పాత డిగ్రీ కళాశాలను మంగళవారం ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థులకు న్యాయం చేయాలని భవనం చెక్కుచెదరని స్థితిలో ఉన్నా ఎందుకు మూసివేశారని సరైన హాస్టల్ వసతులు లేక సరైన హాస్టల్ లేక విద్యార్థులు ఎంతోమంది చాలా కష్టాలు పడుతున్నారని ఎంతో దూరం నుండి కాలేజీలకు వచ్చే విద్యార్థులకు చాలా ఇబ్బంది అవుతుందని తెలిపారు.ఆ భవనంలో వెంటనే విద్యార్థులకు హాస్టల్ వసతులు కల్పించాలని లేనియెడల విద్యార్థులతో పాటు పెద్ద ఎత్తున ధర్నాకు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఎస్ఎఫ్డి సిఓ కన్వీనర్ గోస్కుల అజయ్, జమ్మికుంట నగర కార్యదర్శి భోగం శశాంక్, రోహిత్, ఆఫ్రిద్, మోయిస్, సల్మాన్, రిషికేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంల పంపిణీ

**యూనిఫాంలను తనిఖీ చేసిన స్టేట్ విజిలెన్స్ ఎస్పీఎం శ్రీనివాస్**

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:హుజురాబాద్ మండలంలోని సింగాపూర్ గ్రామ ఎంపీపీఎస్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం ఉచిత స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా ఖచ్చితమైన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కుట్టించిన ఈ యూనిఫాంలను విద్యార్థులకు అందజేశారు.

మహిళా సంఘాల సభ్యులు కుట్టిన ఈ యూనిఫాంల నాణ్యతను పరిశీలించేందుకు స్టేట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ, స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్ సింగాపూర్ పాఠశాలలను ప్రత్యేకంగా సందర్శించారు. యూనిఫాంలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం ఆయన కుట్టు, నాణ్యతా ప్రమాణాలపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. చక్కటి ఫిట్టింగ్, నాణ్యమైన దుస్తులు అందడం పట్ల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

హుజూరాబాద్ వార్త



# జమ్మికుంట బిసి హాస్టల్‌లో ట్రైనీ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ఆరు నెలల్లో సొంత భవనానికి పూర్తిస్థాయి మరమ్మతులు**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలోని బీసీ వసతి గృహాన్ని (హాస్టల్) ట్రైనీ కలెక్టర్ హరిప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థి సంఘాల ఫిర్యాదు నేపథ్యంలో స్పందించిన అధికారులు.. ప్రస్తుత హాస్టల్ భవన పరిస్థితిని, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతా ప్రమాణాలను, హాజరు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ అనిల్ ప్రకాష్ మాట్లాడుతూ... హాస్టల్ పరిస్థితిపై కలెక్టర్ ఆదేశాల మేరకు ట్రైనీ కలెక్టర్‌తో కలిసి విచారణ జరిపామన్నారు. విద్యార్థులను వెంటనే సురక్షి తమైన ప్రైవేట్ భవనంలోకి మారుస్తామని తెలిపారు. ప్రస్తుతమున్న ప్రభుత్వ భవనానికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి, ఆరు నెలల్లోగా సిద్ధం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అలాగే, హాస్టల్‌లో ఆహార నాణ్యతను పరిశీలించామని, విద్యార్థుల సంఖ్యను నమోదు చేసుకున్నామని చెప్పారు. వార్డెన్లు విధిగా సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కఠినంగా ఆదేశించినట్లు వెల్లడించారు. జమ్మికుంటలో బీసీ హాస్టల్‌కు సొంత భవనం అందుబాటులో ఉన్నప్పటికీ, విద్యార్థులకు ప్రాణసంకటంగా మారే అవకాశం ఉన్న అద్దె భవనంలో వసతి గృహం నిర్వహించడంపై పీడీఎస్‌యూ కరీంనగర్ జిల్లా కమిటీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనితో పాటు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్న వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాకు ఇటీవల వినతిపత్రం అందజేశారు. ఈ ఫిర్యాదుపై తీవ్రంగా స్పందించిన కలెక్టర్.. తక్షణ విచారణకు ఆదేశించడంతో తాజా తనిఖీలు చోటుచేసుకున్నాయి.ఈ తనిఖీ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హరిప్రసాద్, బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ అనిల్ ప్రకాష్‌లతో పాటు జమ్మికుంట తహశీల్దార్ గడ్డం సుధాకర్, స్థానిక రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనసమయంలోప్రజలకు.పోలీస్‌శాఖ భద్రత సూచనలు

..ఎస్సై వీణవంక,

ప్రభాత వార్త:వినాయక నిమజ్జన సమయములో ఎస్సై ఆవుల తిరుపతి మంగళవారం వీణవంక మండల ప్రజలకు తగు భద్రత,సూచనలు చేశారు.విగ్రహాల నిమజ్జనోత్సవము ప్రశాంతవాతవరణంలో , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విజయవంతంగా పూర్తి చేయడాని కి మండల ప్రజలు,ఉత్సవ కమిటీ సహకరించాలని కోరుతూ ఊరేగింపు సమయంలో అధిక శబ్దాలు చేసే డీజే వాడకం పై పూర్తి నిషేధమన్నారు.రాత్రి వేళల్లో శబ్ద కాలుష్య ము కాకుండా నిర్ణీత సమయంలో నిమజ్జనం పూర్తి చేయాలన్నారు.ఊరేగింపులో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం లేదా అల్లర్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు.నిమజ్జన ప్రాంతాలైన వాగులు,చెరువులు,కుం టల వద్దకు వచ్చిన చిన్న పిల్లలను,ఈత రాని వారినీ నీటిలోకి దిగనివ్వకుండా,నిమజ్జన చేసేటప్పుడు నిర్వాహకులు నీటిలోకి అనుభవజ్ఞులను దింపాలన్నారు.ఊరేగింపు మార్గాల్లో విద్యుత్ తీగలున్నందున ,పెద్ద విగ్రహాలను తీసుకెళ్లే సమయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అంతేకాకుండా అత్వవసర పరిస్థితుల్లో ప్రజలు 112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్ కు ఫోన్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

# గణేష్ నిమజ్జనం లో డీజేలు వాడితే చర్యలు

**మానకొండూర్ సిఐ, శ్రీలత**



**మానకొండూర్, ప్రభాతవార్త:**

గణేష్ నిమజ్జనం ఉత్సవాలలో డీజేలు వాడితే, డీజే ఆపరేటర్లపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని మానకొండూర్ సిఐ శ్రీలత సూచించారు. మంగళవారం మానకొండూరు మండలంలోని రంగపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మారుతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడిని మానకొండూరు సిఐ శ్రీలత దర్శించుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు. గణేష్ మండపం వద్ద భక్తుల కోసం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేపట్టి, భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ తొమ్మిది రోజులపాటు పూజలు నిర్వహించుకున్నారు. గణేష్ నిమజ్జనాన్ని మండల ప్రజలు శాంతియుత వాతావరణం లో నిర్వహించుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనానికి వెళ్తున్నప్పుడు పైన ఉండే విద్యుత్ తీగల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మండలంలోని మానేరు వాగు, చెరువుల్లో నిర్వహించే నిమజ్జనం వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండలంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భక్తులు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మానకొండూర్ చెరువులో జరిగే గణేష్ నిమజ్జనాన్ని దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా మానకొండూరు మండల కేంద్రం నుండి వరంగల్ వైపు నుండి కరీంనగర్ వెళ్లే వాహనాలను పల్లె మీరు బస్టాండ్ నుండి ముంజంపల్లి వైపుగా వెళ్లే విధంగా ట్రాఫిక్ ను మళ్లించడం జరిగిందని తెలిపారు. గణేష్ నిమజ్జనం రోజున మండల ప్రజలు, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎస్సై తిరుపతి, గ్రామ సర్పంచ్ కొత్త రామ్ రెడ్డి, ఉప సర్పంచ్ కొమురయ్య యాదవ్, మాజీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు గుడాల మహేందర్ గౌడ్,గుడాల శ్రీనివాస్ గౌడ్, మారెల్లి నాగిరెడ్డి, మందల బక్క రెడ్డి, రేవెల్లి రాజలింగం, నాగుల సంపత్, కొక్కిరాల లక్ష్మారెడ్డి, గోపు వెంకట్ రెడ్డి, నాగుల సతీష్, నాగుల కొమురయ్య, నాగుల అంజయ్య, మందాటి అరవింద్, అగ్గి ఆంజనేయులు, పిట్టల అనిల్, అమ్ముల కిరణ్, మండల రామ్ రెడ్డి, రాపల్లి రాకేష్, ఓదెలు, అఖిల్, కట్కూరి వనజ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు

**నేడే... గణేష్ నిమజ్జనం**



మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూరు చెరువు వద్ద బుధవారం జరిగే గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను అధికారులు పూర్తి చేపట్టారు. మానకొండూరు చెరువులో జరిగే గణేష్ నిమజ్జనానికి కరీంనగర్ పట్టణం, తిమ్మాపూర్, మానకొండూర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి వందలాది విగ్రహాలు తరలి రానున్న దృష్ట్యా కరీంనగర్ మున్సిపల్, మానకొండూరు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టారు. మానకొండూరు చెరువు కట్ట పై, కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై విద్యుత్ దీపాలను, భారీ గేట్లు, వైద్య శిబిరం, చెరువులో గజ ఈతగాళ్లు, అగ్నిమాపక సిబ్బంది, చెరువు కట్టపై రెండు భారీ క్రేన్లు, హనుమాన్ టెంపుల్ సమీపంలో మరో రెండు చిన్న క్రేన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వాహనదారులకు ఇబ్బంది లేకుండా వరంగల్ నుండి కరీంనగర్ వెళ్లే వాహనాలను పల్లె మీది బస్టాండ్ నుండి ముంజంపల్లి వైపుగా మళ్లించినట్టు తెలిపారు. గణేష్ నిమజ్జనం వద్ద సీసీ కెమెరాలు, భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మానకొండ చెరువు కట్ట వద్ద నిమజ్జనం తిలకించేందుకు రానున్న భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేపట్టినట్లు తెలిపారు. మండల ప్రజలు గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# బైపాస్ రోడ్డు కాకుంటే ఆత్మహత్యలే శరణ్యం

**గ్రామ సభలో ఆర్డీఓ ముందు బాధితుల ఆవేదన స్పష్టత ఇవ్వని అధికారులు, ప్రజా ప్రతినిధులు తూతూ మంత్రంగానే కొనసాగుతున్న గ్రామ సభలు**

**చిగురుమామిడి, ప్రభాత వార్త**



:కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు పూర్తి కాబోతున్న నాలుగు లైన్ల ప్రధాన రహదారి పనుల్లో భాగంగా చిగురుమామిడి మండల కేంద్రం లో ఇండ్లు కోల్పోతున్న బాధితుల కోసం మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామ సభలో గ్రామస్థులు తాము కోల్పోతున్న ఆస్తులు, జీవనాధారం, నివాసాల గురించి ఆర్డిఓ కు విన్నవించారు. ఇట్టి రోడ్డు వెడల్పు లో దాదాపు 211 ఇండ్లు డ్యామేజి అవుతాయని, మరో 100 ఇండ్లు పూర్తిగా తొలగించాల్సి ఉంటుందని అంటున్నారు. గ్రామం లో నుండి రోడ్డు వేయాలంటే కచ్చితంగా 80 ఫీట్లు కావాలని ఆర్ అండ్ బీ అధికారులు అంటున్న నేపథ్యంలో గ్రామస్థులు మాత్రం అందుకు ససేమి ఒప్పుకోమని అంటున్నారు. ఇప్పటికే 66 ఫీట్ల వరకు ఉన్న రోడ్డు సరిపోతుందని లేదంటే బైపాస్ రోడ్డు వేయాలని కొందరు అనగా మరో కొందరు గ్రామస్థులు బైపాస్ వలన తీవ్ర ఆర్థిక నష్టం జరుగుతుందని అంటున్నారు. మరో కొంతమంది ఇండ్లు కోల్పోతున్న వారికి కనీస నష్ట పరిహారం ఇవ్వాలని లేదంటే ప్రత్యేక కాలనీ నిర్మించి గృహాలు ఇవ్వాలని అంటున్నారు. గ్రామ సభ లో గ్రామస్థుల, బాధితుల అభిప్రాయాలు విన్న ఆర్డీఓ షర్మిల మాట్లాడుతూ రోడ్డు వెడల్పు విషయం లో వెంటనే తాము పూర్తిగా ఒక నిర్ణయానికి రాలేమని, రోడ్డు వెడల్పుతో నష్టపోతున్న బాధితులకు న్యాయం జరిగేలా ఒక నివేదిక ను సిద్ధం చేసి కలెక్టర్ దృష్టికి తీసుకు పోతామని, బలవంతంగా ఎవరి ఇండ్లను తొలగించే పరిస్థితి ఉండదని, అందరి అభిప్రాయాలు, ఆమోదం తో మాత్రమే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రోడ్డు వెడల్పు విషయం లో వదంతులు విని అయోమయానికి గురి కావద్దని కోరారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కనుకయ్య, సర్పంచ్ ఆకవరం భవాని శివ ప్రసాద్, పాక్స్ వైర్మన్ చిటుమల్ల రవీందర్, ఎస్సై జగదీశ్వర్, ఆర్ అండ్ బి ఏఈ సురేష్, ఉపసర్పంచ్ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రమేష్,ఆర్ ఐ రజనీకాంత్ రెడ్డి, జీపీఓ రమేష్ రెడ్డి,వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికే ఇది రెండవ గ్రామ సభ అని తూతూ మంత్రంగానే ముగించారని, ఒక స్పష్టత ఇవ్వడం లేదని, బాధితులకు పూర్తిగా న్యాయం జరగక పొతే ఆత్మ హత్యలే శరణ్య మని సోషల్ మీడియాలో సైతం పోస్టులు పెట్టి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి ఇలాకలో రోడ్డు వెడల్పు లో భాగంగా ఇండ్లు కోల్పోతున్న బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతుంది అనే భరోసా లో ఉన్నట్లు తెలుస్తోంది.



# ఘనంగా ఆర్యవైశ్యుల వనమహోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 1:**

అనుముల మండల, హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆట పాటలు, నృత్యాలు, చిన్నారుల ఆటలు, మహిళల కోలాటాలు, యువకుల సందడితో కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరికీ విందు ఏర్పాటు చేశారు.వన మహోత్సవం అనంతరం నూతనంగా ఎన్నికైన అనుముల మండల ఆర్యవైశ్య సంఘం, హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం, అనుముల మండల యువజన సంఘం, హాలియా పట్టణ యువజన సంఘం కార్యవర్గాలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనుముల మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా పోలా సైదులు, ప్రధాన కార్యదర్శిగా కొండూరు గణేష్, కోశాధికారిగా కట్ట మనోహర్, హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మంచుకొండ ప్రభాకర్, కార్యదర్శిగా మంచుకొండ శ్రీను, కోశాధికారిగా ఆకీ నాగరాజు, అనుముల మండల యువజన సంఘం అధ్యక్షులుగా బచ్చు వెంకన్న, కార్యదర్శిగా సముద్రాల అరవింద్, కోశాధికారిగా తేలప్రోలు ఉదయ్ కుమార్, హాలియా పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా బచ్చు సతీష్, కార్యదర్శిగా గందే మహేష్, కోశాధికారిగా ఊరే వినోద్ లతో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్లు ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్రీశెట్టి శ్రీనివాస్, కోశాధికారి జైనాల వెంకటేశ్వర్లు, అదనపు ప్రధాన కార్యదర్శి తేలుకుంట్ల జానయ్య, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాంపల్లి భాగ్యలక్ష్మి, గుండా నాగరాజు, నల్లగొండ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు వజ్రతేజ, రైస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ చైర్మన్ చిట్టిప్రోలు యాదగిరి, అనుముల మండల ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు వీరమల్ల కృష్ణయ్య, మిట్టపల్లి వాసులు, చీదల్ల లింగయ్య, గౌరవ సలహాదారులు కొత్తమాసు శ్రీనివాస్, తేలప్రోలు శేఖర్, పాంపాటి శ్రీను, వెంపటి శ్రీను, పాంపాటి పాండయ్య, సమ్ముద్రాల శ్రీను, వీరమల్ల శ్రీను ఆర్యవైశ్య సంఘాల సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులుతదితరులు పాల్గొన్నారు.

# రూ. కోట్లలో డిపాజిట్లు సేకరించి మోసం

**లక్నోలో ముగ్గురిని అరెస్ట్ చేసిన కరీంనగర్ పోలీసులు**

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త**

:మల్టీ లెవెల్ మార్కెటింగ్, అధిక వడ్డీ ఆశచూపి కోట్లాది రూపాయల పెట్టుబడులు సేకరించి మోసానికి పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠా గుట్టును కరీంనగర్ పోలీసులు రట్టు చేశారు. ఖిశ్రేయా ఇన్ఫ్రా అండ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ఖి పేరుతో మోసానికి పాల్పడిన ప్రధాన నిందితుడితో పాటు మరో ఇద్దరిని ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అరెస్ట్ చేసి కరీంనగర్‌కు తరలించారు.




**వెలుగులోకి వచ్చిందిలా...**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో కేంద్రంగా 2020లో శ్రేయా ఇన్ఫ్రా అండ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించారు. తక్కువ కాలంలోనే డిపాజిట్లకు రెండు, మూడింతల లాభాలు ఇస్తామని నమ్మబలికారు. నెట్‌వర్క్ చైన్ విధానంలో ఏజెంట్లను నియమించుకుని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో రూ. కోట్లలో డిపాజిట్లు సేకరించారు. ఆరంభంలో కొత్తగా చేరిన వారి డబ్బులతో పాత వారికి చెల్లింపులు చేస్తూ నమ్మకం కుదిర్చారు. అయితే మే 2024 నుంచి చెల్లింపులు నిలిపివేసి బోర్డు తిప్పేశారు. దీంతో మోసపోయామని గ్రహించిన గుగులోత్ శివరాజు అనే బాధితుడు కరీంనగర్ ।టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కేసును కరీంనగర్ సీసీఎస్ కు బదిలీ చేశారు.లక్నోలో దాడి... ట్రాన్సిట్ వారెంట్‌పై తరలింపుకరీంనగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఆర్. ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. పక్కా సమాచారంతో ఈ నెల 18న లక్నోలోని నిందితుల నివాసాలపై దాడి చేసిన పోలీసులు, ప్రధాన నిందితుడైన హేమంత్ కుమార్ రాయ్‌తో పాటు రాజేష్ కుమార్, బ్రిజేష్ కుమార్ మిశ్రాలను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.లక్నో చీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో నిందితులను హాజరుపరిచిన పోలీసులు, ట్రాన్సిట్ వారెంట్‌పై వారిని కరీంనగర్‌కు తరలించారు.అధికారులకు అభినందనలు – బాధితులకు విజ్ఞప్తిఈ క్లిష్టమైన కేసును చాకచక్యంగా ఛేదించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఆర్. ప్రకాశ్ గౌడ్, ఎస్ఐ డి. మహిపాల్ రెడ్డితో పాటు ప్రత్యేక బృంద సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.ఈ సంస్థ చేతిలో మోసపోయిన బాధితులు ఎవరైనా ఉంటే ధైర్యంగా ముందుకు వచ్చి, సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో లేదా కరీంనగర్ సీసీఎస్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సీపీ విజ్ఞప్తి చేశారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు.

## విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పిఈటి టీచర్ కు జైలు శిక్ష.

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :**

స్కూల్లో విద్యార్థులకు ఆటలు నేర్పాల్సిన పీఈటి అదే స్కూల్ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన నేరంలో నిందితుడైన కొత్త సాయినాథ్ పటేల్ 25 కు ఐదు సంవత్సరాల జైలు శిక్ష, 2000 రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ మొదటి అదనపు జిల్లా జడ్జి వెంకటేష్ మంగళవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం గంగాధర మండల కేంద్రానికి చెందిన 12 సంవత్సరాల బాలిక కొత్తపల్లిలోని ఓ ప్రైవేట్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్నది. జూలపల్లి మండలం కీచులాటపల్లికి చెందిన కొత్త సాయినాథ్ పటేల్ అదే స్కూల్లో పీఈటిగా పనిచేస్తున్నాడు. తేదీ 2025 జనవరి 27న మధ్యాహ్నం గేమ్స్ పీరియడ్ లో ఆటలు ముగిసిన తర్వాత పిఈ టి బాధిత విద్యార్థినితో బాల్ ను స్పోర్ట్స్ స్టోర్ రూమ్ లో పెట్టమని తెలపగా ఆమె వెళ్లింది. ఆమె వెనకాలే రూమ్ లోకి వెళ్లిన పీఈటి సాయినాథ్ ఆమెపట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఈ సంఘటనపై బాధితురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి పోలీసులు సాయినాథ్ పై కేసు నమోదు చేయగా ఎస్సై సాంబ మూర్తి దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను సిఎంఎస్ హెడ్ కానిస్టేబుల్ నాగని రాజేందర్, సిడిఓ నిహారికలు కోర్టులో ప్రవేశపెట్టగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మంచికట్ల రాజేశం సాక్షులను ప్రవేశపెట్టి వాదనలను వినిపించారు. సాక్షాధారాలు పరిశీలించిన జిల్లా రెండవ ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఇన్చార్జి న్యాయమూర్తి మొదటి అదనపు జిల్లా జడ్జి వెంకటేష్ నిందితునికి జైలు శిక్ష జరిమానా విధించారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

న్యాయవాదుల సమస్యలపై పూర్తి అవగాహనతో ఉన్నామని ముఖ్యంగా మహిళా న్యాయవాదులు వృత్తిలో నిలబడాలంటే వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను బార్ కౌన్సిల్ దృష్టికి తీసుకొని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని న్యాయవాదులకు ఎప్పటికీ అందుబాటులో ఉంటామని రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్లు చెందాల శైలజ, రోహిణి స్మిత చల్లూరి లు తెలిపారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి చంద్ర పాటి కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాకు చెందిన న్యాయవాదులు శైలజ, రోహిణి స్మిత లు బార్ కౌన్సిల్ మెంబర్లుగా ఎంపికైన సందర్భంగా మంగళవారం వారికి జిల్లా కోర్టు ఆవరణలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ బార్ కౌన్సిల్ మెంబర్లుగా ఎంపికైన ఇద్దరికీ అభినందనలు తెలిపారు.న్యాయవాదుల సమస్యలను, ఇబ్బందులను మెంబర్ల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం బార్ అసోసియేషన్ కార్యవర్గం బార్ కౌన్సిల్ మెంబర్లను శాలువా మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బొడ్ల గీతారాణి,బండ శివకుమార్, కార్యదర్శి సుంకే దేవకిషన్, కోశాధికారి బొజ్జ స్వామి, బెజ్జంకి శ్రీకాంత్ సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు

## హిందూ పండుగల పట్ల కాంగ్రెస్ చిన్న చూపు

**కొత్తపల్లి ,సెప్టెంబర్22 (ప్రభాతవార్త)**

గత అనేక సంవత్సరాలుగా కరీంనగర్ శివారు చింతకుంట కెనాల్ వద్ద ప్రతి ఏటా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని అందుకు భిన్నంగా ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వ నిరక్ష వ్యాఖ్యరి వల్ల ముందస్తుగా ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని కాంగ్రెస్ పార్టీ హిందువుల పండుగల పట్ల చిన్నచూపు ధోరణి అందుకు కారణమని బిజెపి కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరు హరీష్ విమర్శించారు. వినాయక నిమర్జనం కొరకు అవసరమైన ఏర్పాట్ల పరిశీలనకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ పోలీస్ కమిషనర్లతో పాటు వివిధ అధికారులతో కలిసి చింతకుంట సందర్శించడం జరిగిందనీ సంబంధిత అధికారులకు కూడా చింతకుంట కెనాల్ లోకి నీటిని విడుదల చేయాలని కోరడం జరిగింది కానీ నిమజ్జనానికి రెండు రోజులే ఉన్నా కూడా ఎస్సారెస్పీ నీటిని అధికారులు విడుదల చేయకపోవడం వలన హిందూ సంఘాలు ఖండించి సోమవారం రోజున పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు హిందూ సంఘాల నాయకులు వినాయక మండపాల నిర్వాహకుల పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది దాని కారణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి నీటిని విడుదల చేయడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి గుంజేటి శివకుమార్ మాట్లాడుతూ బిజెపికి వచ్చిన మైలేజ్ ఓర్వలేకనే స్థానిక కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ , కాంగ్రెస్ నాయకులు మా కృషి వల్లనే కెనల్లోకి నీటిని వదిలారని గొప్పలకు చెబుతున్నారనీ దుయ్యబట్టారు ఎల్లప్పుడూ హిందువులకు అండగా ఉండే బీజేపీ పార్టీ పోరాటం వల్లనే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో బిజెపి కొత్తపల్లి మండల అధ్యక్షులు కుంట తిరుపతి , ఎస్టీ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస నాయక్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచకొండ కొమురయ్య ,జిల్లా నాయకులు జిట్టవేణి రేణు, శ్రీనివాస్ నాయక్,బుస అనిల్ కుమార్ దాసరి రవి తదితరులు పాల్గొన్నారు

## ముదిమాణిక్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలకు ఈ యొక్క కార్డు అవసరముంటుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జగన్, రేణుక ,ప్రవంతి , సరస్వతి, పరశురాములు జిపిఓ బాలరాజు, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, మాజీ సర్పంచ్ జక్కుల రవి, డీలర్ బోయిని చందర్, మాజీ వార్డ్ సభ్యులు ధనపాటి రాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకున్న గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## నల్ల బ్యాడ్జీలతో బ్యాంక్ ఉద్యోగుల నిరసన

**కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త:**

ఐదు రోజుల పని విధానంను బ్యాంకింగ్ వారంగా పరిగణించి తమ న్యాయమైన డిమాండ్ లను అమలు చేయాలని తెలంగాణ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కార్యదర్శి టి.రాజు కోరారు. యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ బ్యాంకింగ్ యూనియన్ పిలుపు మేరకు మంగళవారం నల్ల బ్యాడ్జ్ లు ధరించి నిరసన తెలిపారు. ఈ నెల 28 నుండి 30 వరకు మూడు రోజుల సమ్మెకు, ఆ తర్వాత అక్టోబర్ 26 నుండి నిరవధిక సమ్మెకు పిలుపునిస్తున్నామన్నారు.

## పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా గణనాథుని పూజలు

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం,**



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త**

:గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రతిష్ఠించిన గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ప్రత్యేక పూజల్లో పాల్గొని గణనాథునికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సిబ్బందితో పాటు పలువురు భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గణనాథునికి 108 రకాల ప్రసాదాల సమర్పన

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త**

:భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో శ్రీ విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు అత్యంత సందడిగా, వైభవంగా కొనసాగాయి. ఉత్సవాల చివరి రోజును పురస్కరించుకుని శ్రీ మహాగణపతికి 108 రకాల విభిన్న ప్రసాదాలతో ప్రత్యేక మహాప్రసాదంఖి సమర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గణనాథుడు సకల బాధల నుంచి విముక్తి కల్పించి, విఘ్నాలను తొలగించి విద్యార్థులకు చక్కని విద్యను, ఉజ్వలమైన భవిష్యత్తును ప్రసాదిస్తారని ఆయన తెలిపారు. గణనాథునికి ఉండ్రాళ్ళు, మోదకాలు అంటే అత్యంత ప్రియమైనవని పేర్కొంటూ.. స్వామివారికి ఇష్టమైన ఉండ్రాళ్ళు, మోదకాలు, గారెలు, పులిహోర, పెరుగన్నం, శిరా, పొంగలి, పాయసం, గుడాలు, అటుకులు, వివిధ రకాల పండ్లతో సహా సుమారు వందకు పైగా (108 రకాల) ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించినట్లు చెప్పారు.

## పాత పంచాయతీ స్థలంలో మహిళా సంఘం బిల్డింగ్ ఏర్పాటు చేయండి.

**భారత మాత గ్రామైక్య సంఘం డిమాండ్**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త**

:కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపెల్లి గ్రామంలో కొత్త వివో భవన నిర్మాణానికి పంచాయతీ పాలకవర్గంతో పాటు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకరించాలని భారత మాత గ్రామైక్య సంఘం అధ్యక్షులు మార్కొండ లత కోరారు. మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గతంలో సర్పంచ్ గా పనిచేసిన గడ్డం సుగుణ వివో భవనానికి స్థలం కేటాయించారని చెప్పారు. కాగా అప్పటి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆ స్థలంలో కొత్త గ్రామపంచాయతీ కట్టగా, పాత గ్రామ పంచాయతీ భవనాన్ని మహిళా సంఘానికి వాడుకున్నామని తెలిపారు. అయితే భవనం కూల్చకుండా ప్రస్తుత సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ అడ్డుకోవడంతో గ్రామంలో గొడవ జరిగిందనీ, ఆ గొడవకు మహిళా సంఘాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం పాత పంచాయతీ భవనం కూల్చి వేయడం జరిగిందని, ఆ స్థలంలో కొత్త భవనం నిర్మించేలా పంచాయతీ పాలకవర్గం తీర్మానం ఇవ్వాలని కోరారు. మహిళా సంఘాలకు, రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదనీ.. కావున వెంటనే భవన నిర్మాణం పూర్తిచేసి, మహిళలకు అందుబాటులోకి తేవాలన్నారు.

# పోషకాహారంతో బంగారు భవితకు బాటలు

**అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి..**

**తల్లులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్..**

**తంగళ్లపల్లి,ప్రభాతవార్త..**



పిల్లలకు సరైన పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వడంతో వారి బంగారు భవితకు బాటలు వేయవచ్చని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.9వ పోషణ మాసం సందర్భంగా జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా మన అంగన్వాడీ మన బాధ్యత కింద ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతను గర్భిణులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పోషణ మాసం సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు, బెల్లం, నువ్వులు, బాలామృతంతో సిద్ధం చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం 10 నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించాలని,కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ తదితర అంశాలపై స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు.జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి నెలా తల్లిదండ్రులు బాధ్యతగా ఆరేళ్లలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు, బరువు నమోదు చేయించాలని దానికి అనుగుణంగా పోషకాహారం అందించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరించారు. తీవ్రమైన పోషకాహార లోపం, మధ్యస్థ తీవ్ర పోషకాహార లోపం, తీవ్రమైన తక్కువ బరువు, మధ్యస్థ తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందిస్తారని వివరించారు.సూపర్ వైజర్లు, సీడీపీఓలు తమ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీ చేయాలని సూచించారు.పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు తల్లితండ్రుల ఇద్దరి బాధ్యతని పేర్కొన్నారు. బాలల మొదటి వెయ్యి రోజుల దశ కీలకమని, వారికి సరైన పోషకాహారం ఇంట్లో సైతం ఇవ్వాలని సూచించారు. చక్కర పదార్థాలు ఇవ్వకూడదని తెలిపారు. తల్లులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలిగర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేకత పెట్టారని తెలిపారు.ఎదుగుదల లోపించిన పిల్లలకు వైద్యం అందించాలి5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు సమస్య, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. సేవలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్బ్రెడ్, సర్పంచ్ మోర లక్ష్మీ రాజం, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్, వైద్య, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్లలో ఈ నెల 30న సీఎం రేవంత్‌రెడ్డి భారీ సభ

**లక్ష మందితో సక్సెస్ చేస్తాం**

**కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలి**

**300 కోట్ల నేతన్న బకాయిలు తీర్చింది రేవంత్ రెడ్డే**

**సీఎం సభతో కేటీఆర్ కు వణుకు**

**జిల్లా కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ, ప్యాక్స్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.లక్ష మందితో సభ ఈ నెల 30న సిరిసిల్లలో లక్ష మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో మరో పది వేల రోజులు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందన్నారు. రేవంత్ రెడ్డి సభ సిరిసిల్లలో ఉందంటే కేటీఆర్ వెన్నులో వణుకు పుడుతుందని, కేటీఆర్ పతనం ఈ నెల 30 నుంచే మొదలు కాబోతుందని అన్నారు.ఫామ్ హౌజ్ కల్చర్ తెచ్చింది బీఆర్ఎస్ రాష్ట్రంలో ఫామ్ హౌజ్ కల్చర్ తెచ్చింది బీఆర్ఎస్ పార్టీనేనని ఆది శ్రీనివాస్ విమర్శించారు. రాష్ట్రంలో ఫామ్ హౌజ్ ఫైల్స్ పై సినిమానే తీయొచ్చన్నారు. ఎర్రవెల్లి, రంగనాయక సాగర్, జన్వాడలో ఫామ్ హౌజ్ లు కట్టుకున్నారని ఆరోపించారు. రంగనాయక సాగర్ లో పేద రైతుల భూములు పోతాయి కానీ హరీష్ రావు భూములు పోలేదన్నారు. జన్వాడలో నాలాపై కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టారని, రాష్ట్రంలో 22ఏ ను అడ్డుపెట్టుకుని బడా బాబులు భూములు దోచుకున్నారని అన్నారు. 22ఏ లో ఇల్లు నిర్మించుకున్న పేదల ఇళ్లకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. సిరిసిల్లలో కల్వకుంట్ల కుటుంబం భూములు దోచుకుందని, కవిత, రమ్య రావు లాంటి కుటుంబ సభ్యులే మీపై ఆరోపణలు చేస్తున్నారని, వాటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి సభ ద్వారా ఎవరు మంచోళ్లో, ఎవరు వెధవల్లో తెలుస్తుందన్నారు.300 కోట్ల నేతన్న బకాయిలు తీర్చింది రేవంత్ రెడ్డేనేతన్నలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన 300 కోట్లకు పైగా బకాయిలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చారని, నేతన్నలకు అండగా రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో వేములవాడలో 50 కోట్లతో యార్న్ డిపో తెచ్చామన్నారు.కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలికేసీఆర్ రాజన్న ఆలయానికి ఏటా 100 కోట్లు ఇస్తానని మోసం చేశారని, పది సంవత్సరాల్లో నయా పైసా ఇవ్వలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి రాజన్న ఆలయానికి రెండుసార్లు వచ్చి 250 కోట్లు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కేసీఆర్ రాజన్న సన్నిధికి వచ్చి క్షమాపణ కోరాలని, ముక్కు భూమికి రాసి రాజన్నను క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు.సిరిసిల్ల జిల్లా ఇవ్వొద్దని కేటీఆర్ లేఖ రాశారుకేటీఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇవ్వొద్దని లేఖ రాయలేదా అని ప్రశ్నించారు. ప్రజలు పోరాటం చేస్తేనే జిల్లా వచ్చిందని, కేటీఆర్ వల్ల కాదని అన్నారు. మంత్రిగా కేటీఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లాను గాలికి వదిలేశారని, 2018లో హరీష్ రావు తనను ఓడగొట్టడానికి సూరమ్మ చెరువు ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టి చుక్క నీరు కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రతి మండలంలో సమావేశాలు ఏర్పాటు చేసుకుని ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఉమ్మడి జిల్లా మంత్రులు, పీసీసీ అధ్యక్షులతో ఒక కమిటీ వేస్తామని తెలిపారు.

# అంగన్‌వాడీల బలోపేతానికి ప్రజాభాగస్వామ్యం కీలకం

**మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా**

**సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త**

చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు పట్టుగొమ్మలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి పేర్కొన్నారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా స్థానిక 3వ వార్డులో నిర్వహించిన 'మన అంగన్‌వాడీ – మన బాధ్యత' కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'అంగన్‌వాడీ నిర్వహణ కమిటీ' (ఏఎంసీ)ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. కేంద్రాల్లో మౌలిక వసతులు, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్ సౌకర్యాల పర్యవేక్షణపై కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వ పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు సక్రమంగా అందేలా చూడటంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ ప్రశాంత్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆర్పీలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గొర్రెలను అపహరించిన నిందితులు రిమాండ్

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

గొర్రెలను,పొట్టేళ్లను అపహరించిన కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన ముస్తా బాద్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బండారి లింగయ్య యెక్క మూడు గొర్రెలు రెండు పొట్టేళ్లను అపహరించినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి అనుమానితులను విచారించగా దుబ్బాక మండలానికి చెందిన శ్రీనివాస్,నూనె ప్రభాకర్ లు గొర్రెలను,పొట్టేళ్లను అపహరించి తంగళ్లపెల్లి మండలం అంకిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన చింతల రాజు,అలియాస్ రవి అను నతనికి విక్రయించగా,ఈ ముగ్గురిని మంగళవారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ముస్తాబాద్ మండల ఎస్సై జ్యోతి వివరాలు వెల్లడించారు.

# ఘనంగా వినాయకునికి కుంకుమ పూజలు

**ముస్తాబాద్ ప్రభాత వార్త**



ముస్తాబాద్ మండలము గూడెం గ్రామములో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 17 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యములో మంగళవారం కుంకుమ పూజల కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమములో గ్రామ మహిళా భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొని,వేద మంత్రోచ్చారణ ల మధ్య, గణనాథునికి ప్రత్యేక అర్చనలు చేశారు.గణనాథుని ఆశీస్సులతో గ్రామ ప్రజలు,సుఖ సంతోషాలతో, అష్టఐశ్వా ర్యాలతో వర్ధిల్లాలని యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు కోరారు.కుంకుమ పూజల తదనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# టూరిజం క్లబ్ పోటీలలో ఆవునూరు ప్రథమస్థానం

**ముస్తాబాద్ ప్రభాతవార్త**

మండల స్థాయిలో మంగళవారం నిర్వహించిన యువ టూరిజం క్లబ్ పోటీలలో ఆవునూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రథమస్థానం సాధించారు.ప్రథమస్థానం సాధించినందుకు గాను 10 వేల రూపాయల నగదు అందించారు.